@vaartanews @mvnewstv www.mivaartanews.com
TGBIL/25/A0512
మన వార్త
AP EDITION
ప్రతి అక్షరం... ప్రజల కోసం
విజయవాడ
ఆదివారం 11 అక్టోబర్ 2026
సంపుటి : 2
సంచిక : 260
పేజీలు : 8 వెల : 5/-

వార్త తెలుగు డిజిటల్ దినపత్రిక
విలేకరులు కావలెను
ఈ క్రింది నెంబర్లకు వాట్సప్ ద్వారా తమ వివరాలు పంపగలరు
96763 94932
తెలుగు పత్రికా రంగంలో మరో సంచలనం. వినూత్న రీతిలో వెలువడుతూ విశేష ప్రజాదరణ పొందుతున్న మీ వార్తన్యూస్ తెలుగు డిజిటల్ దినపత్రికకు విలేకరులు కావలెను
ఆసక్తి అనుభవం కలిగిన వారు సంప్రదించగలరు.
జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారీగా ఆర్‌సీ ఇంచార్జీలు, మండలాల వారీగా విలేకరులు కావలెను.
సీనియర్లకు ప్రాధాన్యం
కొత్తవారికి అవకాశం ఉంటుంది

SIMULTANEOUSLY PRINTED AT HYDERABAD | BANGALORE | CHENNAI | DELHI | MUMBAI | ANANTAPUR | GUNTUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | MANGALAGIRI | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAHMUNDRY | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VIJAYAWADA | VISAKHAPATNAM | WARANGAL

# నవంబర్ 15 నాటికి
# ఎన్నికలు పూర్తి



- అభ్యర్థుల గెలుపు బాధ్యత ఇన్‌ఛార్జ్ మంత్రులదే
- స్థానిక ఎన్నికలకు ముఖ్యమంత్రి చంద్రబాబు డెడ్‌లైన్ ఫిక్స్ చేశారు
- గెలుపు టార్గెట్ 100 శాతంగా నిర్ణయించారు
- నవంబర్15 నాటికి ఎన్నికల ప్రక్రియ పూర్తి చేసి, పాలనపై పూర్తిస్థాయిలో ఫోకస్ పెట్టాలని మంత్రులకు దిశానిర్దేశం చేశారు.
- కేబినెట్ భేటీ ముగిశాక సహచర మంత్రులతో సీఎం చంద్రబాబు చర్చలు

**అమరావతి**

స్థానిక ఎన్నికలకు ముఖ్యమంత్రి చంద్రబాబు డెడ్‌లైన్ ఫిక్స్ చేశారు. గెలుపు టార్గెట్ 100 శాతంగా నిర్ణయించారు. నవంబర్ 15 నాటికి ఎన్నికల ప్రక్రియ పూర్తి చేసి, పాలనపై పూర్తిస్థాయిలో ఫోకస్ పెట్టాలని మంత్రులకు దిశానిర్దేశం చేశారు. బీసీ రిజర్వేషన్ల నుంచి కూటమి పార్టీల సమన్వయం వరకు ఎన్నికల వ్యూహంపై కీలక సూచనలు చేశారు. ఎల్‌నినో సవాళ్లను ఎదుర్కొంటూనే నియోజకవర్గాల అభివృద్ధికి నిధుల విడుదలపైనా కీలక ప్రకటన చేశారు. కేబినెట్ భేటీ ముగిశాక సహచర మంత్రులతో సీఎం చంద్రబాబు చర్చలు జరిపారు. స్థానిక సంస్థల ఎన్నికలే అజెండాగా జరిగిన మంత్రివర్గ సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు ఎన్నికల సన్నద్ధత, - మిగతా3లో



## మొగాంబో మోదీ ప్రజాస్వామ్యాన్ని నాశనం చేస్తున్నారు

- చేసిన నేరాలకు మూల్యం చెల్లించాల్సిందే'
- చెన్నైలో జరిగిన ఛాత్రోన్ కీ గూంజ్ కార్యక్రమంలో రాహుల్ గాంధీ కీలక వ్యాఖ్యలు
- దేశంలో ప్రజల గొంతులను అణచివేసేందుకు మోదీ ప్రభుత్వం ప్రయత్నిస్తోంది
- గత 15 ఏళ్లుగా ఆయన సాగిస్తున్న నాటకం ముగింపు దశకు చేరుకుంది




## గెలిస్తే నిజాయతీ ఓడితే అవకతవకలా

- ఈసీకి మద్దతుగా 124 మంది మాజీ ఐఏఎస్, ఐఎఫ్ఎస్‌ల బహిరంగ లేఖ
- భారత ఎన్నికల సంఘానికి, సర్ ప్రక్రియకు మద్దతుగా 124 మంది సభ్యుల మాజీ ఐఏఎస్, ఐఎఫ్ఎస్ అధికారుల బృందం ఒక బహిరంగ లేఖను విడుదల
- ఎలాంటి సరైన ఆధారాలు లేకుండా ఓట్ల చోరీ జరిగిందని, ఎన్నికల రిగ్గింగ్ అని ఆరోపణలు చేయడం సరికాదు



## పార్టీ అభ్యర్థులకు లీగల్ సెల్ రక్షణ
## కవచంలా నిలవాలి

- స్థానిక సంస్థల ఎన్నికలు అత్యంత కీలకమైన దశలోకి వెళ్తున్నాయి
- పార్టీ లీగల్ సెల్ ఇక సాధారణ అనుబంధ విభాగంగా కాకుండా ఎన్నికల ప్రక్రియ మొత్తాన్ని న్యాయపరంగా పర్యవేక్షించే వ్యవస్థగా పనిచేయాలి
- రాష్ట్రంలో చట్టాలు, నిబంధనలు, ఎన్నికల వ్యవస్థలు ఉన్నప్పటికీ అవి సక్రమంగా అమలవడం లేదు
- 2024 ఎన్నికల తర్వాత వైఎస్సార్‌సీపీ కార్యకర్తలపై తప్పుడు కేసులు, దాడులు, వేధింపులు జరిగాయని, అలాంటి పరిస్థితుల్లో లీగల్ సెల్ కార్యకర్తలకు అండగా నిలిచింది
- వైఎస్సార్‌సీపీ స్టేట్ కోఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి

## నలుగురు మాజీ సీఎంలు, 7వేల మంది అరెస్ట్

- దిల్లీలో ఉద్రిక్తతకు దారితీసిన సీజేపీ నిరసన
- సీఈసీ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని, ఓటర్ల జాబితాలో అక్రమాలను అరికట్టాలని డిమాండ్ చేస్తూ సీజేపీ చేపట్టిన ఆందోళనలు ఉద్రిక్తతకు దారితీశాయి
- నిరసనల్లో పాల్గొనేందుకు వచ్చిన నలుగురు మాజీ ముఖ్యమంత్రులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.



## అక్టోబర్ 2028 నాటికి
# రాజధాని పూర్తి చేయడమే లక్ష్యం



- ల్యాండ్ పూలింగ్ జరుగుతున్న గ్రామాల్లో స్థానిక ఎన్నికలను పెండింగ్ లో పెడుతున్నాం
- అమరావతి నిర్మాణ పనుల్లో వేగం పెంచాలని నారాయణ ఆదేశాలు
- ఐకానిక్ టవర్ల పనులను పరిశీలించిన మంత్రి నారాయణ




## విమానంలో పైలట్ స్మిత్‌పై దాడి
## కేసు నమోదు చేసిన ఎన్ఐఏ

- విమానం గాల్లో ఉండగానే కెప్టెన్ స్మిత్ మచ్చుర్‌పై కో పైలట్ కత్తితో దాడి చేసిన ఘటనపై కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం
- కేసును జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఏ)కు అప్పగించింది.
- ఘటన వెనుక ఏదైనా పెద్ద కుట్ర ఉందా అనే అంశాన్ని కూడా ఎన్ఐఏ పరిశీలించనుంది.

## ప్రకృతి సేద్యంలో దేశంలోనే
# ఏపీ అగ్రస్థానం

- ప్రకృతి సేద్యంలో ఏపీ నంబర్ 1, 25 లక్షల మంది రైతులు లక్ష్యం: సీఎం చంద్రబాబు
- రాష్ట్రంలో 25 లక్షల మంది రైతులను భాగస్వాములను చేయడమే లక్ష్యం
- రసాయనాలతో పోలిస్తే ప్రకృతి సాగుతో 47 శాతం పెరిగిన రైతుల ఆదాయం
- రసాయన ఎరువుల వాడకం తగ్గించినందుకు కేంద్రం నుంచి రూ.218 కోట్ల ప్రోత్సాహకాలు
- జీవామృతం తయారీ కోసం రాష్ట్రంలో మరిన్ని గోకులాలు నిర్మిస్తామని వెల్లడి



**అమరావతి**

ప్రకృతి వ్యవసాయాన్ని విస్తృతం చేయడంలో ఆంధ్రప్రదేశ్ దేశంలోనే అగ్రస్థానానికి చేరిందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు. రాష్ట్రంలో 25 లక్షల మంది రైతులను ప్రకృతి సేద్యం వైపు ప్రోత్సహించడమే లక్ష్యమని స్పష్టం చేశారు. ప్రకృతి సేద్యం, ప్రధానమంత్రి కృషి సించాయీ యోజన (పీఎండీఎస్)పై ఆయన శనివారం టెలికాన్ఫరెన్సు నిర్వహించారు. ఈ సమావేశంలో మంత్రి అచ్చెన్నాయుడు, రైతులు, కమ్యూనిటీ రిసోర్స్ పర్సన్లు, వ్యవసాయ శాఖ అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ.. 2016లో కేవలం 40 వేల మంది రైతులతో ప్రారంభమైన ఈ ప్రస్థానం నేడు 17.73 లక్షల మందికి చేరిందన్నారు. కొందరు గతంలో ఇది విజయవంతం కాదని దుష్ప్రచారం చేసినా, రైతులు అద్భుతమైన ఫలితాలు సాధించారని కొనియాడారు. రసాయన ఎరువులతో భూసారం క్షీణించి, సాగు ఖర్చులు పెరిగి రైతులకు భారం అవుతోందన్నారు. కానీ ప్రకృతి సేద్యం ద్వారా పెట్టుబడి వ్యయం తగ్గి ఆదాయం గణనీయంగా పెరుగుతోందని వివరించారు. “రసాయన ఎరువులతో పోలిస్తే ప్రకృతి వ్యవసాయం ద్వారా రైతులకు సగటున 47 శాతం మేర ఆదాయం పెరిగింది. పత్తి పంటలో 96 శాతం, కందుల్లో 87 శాతం నికర ఆదాయం లభించింది. తీవ్రమైన కరవు పరిస్థితులను సైతం తట్టుకుని ఈ విధానంలో మంచి దిగుబడులు వస్తున్నాయి,” అని చంద్రబాబు తెలిపారు. రాష్ట్రంలో ప్రకృతి - మిగతా3లో

## పాకిస్థాన్‌లో మరో దారుణం..

- క్రైస్తవుడి ఇల్లు, షాప్‌కు నిప్పు.. 35 కుటుంబాల వలస
- పాకిస్థాన్‌లో క్రైస్తవుడిపై దైవదూషణ ఆరోపణలు
- ఆగ్రహంతో ఇల్లు, దుకాణాన్ని తగలబెట్టిన ముస్లిం మూక
- భయంతో 35కు పైగా క్రైస్తవ కుటుంబాలు గ్రామం విడిచి పరారీ
- భారీగా పోలీసుల మోహరింపు, దర్యాప్తు ప్రారంభం
- దైవదూషణ చట్టాల దుర్వినియోగంపై తీవ్ర ఆందోళన



# మొగాంబో మోదీ ప్రజాస్వామ్యాన్ని నాశనం చేస్తున్నారు

ప్రధాని నరేంద్ర మోదీపై లోక్‌సభ ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీ తీవ్ర విమర్శలు చేశారు. మోదీని మొగాంబోగా అభివర్ణిస్తూ- ఆయన భారత ప్రజాస్వామ్యాన్ని నాశనం చేస్తున్నారని ఆరోపించారు. దేశానికి చేసిన నేరాలకు ప్రధాని మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. ప్రజాస్వామ్యంపై నేరుగా దాడి చేయడంతో పాటు ఓట్ల చోరీకి పాల్పడుతున్నారని రాహుల్ విమర్శించారు. చెన్నైలో శనివారం యువతతో ఛాత్రోన్ కీ గూంజ్ (విద్యార్థుల గళం) ఆరో ఎడిషన్ కార్యక్రమంలో మాట్లాడిన రాహుల్ గాంధీ కీలక వ్యాఖ్యలు చేశారు. దేశంలో ప్రజల గొంతులను అణచివేసేందుకు మోదీ ప్రభుత్వం ప్రయత్నిస్తోందని మండిపడ్డారు. దేశ రాజధాని దిల్లీలో ఇటీవల చోటుచేసుకున్న పరిణామాలను ప్రస్తావిస్తూ - నగరమంతా మూసివేయాల్సిన పరిస్థితి ఏర్పడిందని, పోలీసులు విద్యార్థులపై దాడులు చేశారని రాహుల్ గాంధీ ఆరోపించారు. బీజేపీ కూడా తన అనుచరుల ద్వారా విద్యార్థులపై దాడులు చేయించిందని విమర్శించారు.

'మోదీ సమస్య ఏంటంటే- ఆట ముగిసిపోయిందని ఆయన అర్థం చేసుకోవడం లేదు. గత 15 ఏళ్లుగా ఆయన సాగిస్తున్న నాటకం ముగింపు దశకు చేరుకుంది. దేశానికి చేసిన నేరాలకు మోదీ మూల్యం చెల్లించేలా మేం చేస్తాం'

ఇక్కడ రాహుల్ గాంధీ ప్రధానిని మొగాంబోతో పోల్చారు. ప్రముఖ బాలీవుడ్ చిత్రం మిస్టర్ ఇండియాలోని విలన్ పాత్ర పేరు మొగాంబో. దివంగత నటుడు అమ్రిష్ పురి పోషించిన ఆ పాత్రను ప్రస్తావిస్తూ మొగాంబో మోదీ అని అన్నారు. రాహుల్ దీని గురించి మాట్లాడే సమయంలో వెనుక స్క్రీన్‌పై 1987లో విడుదలైన మిస్టర్ ఇండియా సినిమాలోని దృశ్యాన్ని కూడా ప్రదర్శించారు. అందులో అమ్రిష్ పురి ముఖానికి



బదులుగా మోదీ ముఖాన్ని మార్ఫింగ్ చేసి చూయించారు.

**తమిళ సంస్కృతి, భాషపై మోదీ దాడి చేస్తున్నారు: రాహుల్**

ఇక ప్రధాని మోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షా- తమిళనాడు సంస్కృతి, భాష సహా చరిత్రపైనా దాడి ప్రారంభించారని రాహుల్ గాంధీ ఈ సందర్భంగా ఆరోపించారు. తమిళనాడుపై హిందీని రుద్దుతామని అమిత్ షా బహిరంగంగా చెబుతున్నారని విమర్శించారు. కొత్త జాతీయ విద్యా విధానం (చీజ్రూ) ద్వారా 3 భాషల విధానాన్ని అమలు చేస్తూ విద్యార్థుల్లో ప్రశ్నించే తత్వాన్నే అణచివేస్తున్నారని రాహుల్ మండిపడ్డారు. తమిళనాడును ఇంకా నియోజకవర్గాల పునర్విభజన (డీ లిమిటేషన్) ప్రక్రియ ద్వారా శిక్షించేందుకు కూడా ప్రయత్నిస్తున్నారని రాహుల్ కేంద్ర ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు.

'తమిళ సంస్కృతి, భాష, చరిత్రపై మోదీ దాడి చేయడాన్ని మేం అనుమతించబోం. ఆయన తమిళనాడును ముట్టుకోలేరు' అని స్పష్టం చేశారు. తమిళనాడు నేలపైకి రావడం తనకు గౌరవంగా ఉందన్న రాహుల్, ఈ రాష్ట్ర ప్రజల నుంచి తాను తరచూ కొత్త విషయాలు నేర్చుకుంటానని తెలిపారు. ఈ క్రమంలోనే తమిళనాడు సామాజిక సంస్కర్త పెరియార్ బోధనలను రాహుల్ గుర్తుచేశారు. ఇతరులు చెప్పారని ఏ విషయాన్నీ గుడ్డిగా అనుసరించకూడదని, ప్రతి అంశాన్నీ విశ్లేషించి, ప్రశ్నించి తెలుసుకోవాలని పెరియార్ సూచించినట్లు చెప్పారు.

**విద్యార్థులు దేనికీ భయపడొద్దు**

ఇక దేనికి భయపడవద్దనేదే విద్యార్థులకు తాను చెప్పదలుచుకున్న ప్రధాన సందేశం అని రాహుల్ గాంధీ అన్నారు. ప్రశ్నించడం, ఆసక్తితో తెలియని విషయాలను తెలుసుకోవాలనుకోవడం సమాజ పురోగతికి పునాదులని, ప్రజాస్వామ్యం కూడా ప్రశ్నించే తత్వం నుంచే పుట్టిందని తెలిపారు. విద్యార్థులు స్వేచ్ఛగా ప్రశ్నలు అడగాలని, ప్రజాస్వామ్య విలువలను కాపాడేందుకు భయపడకుండా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ప్రజాస్వామ్యంపై దాడి చేసిన వారందరినీ న్యాయస్థానం ముందు నిలబెడతామని పేర్కొన్నారు. ఇక చెన్నైకి ముందు కోటా, దేహ్రాదూన్, ప్రయాగ్ రాజ్, పుణె, ఇందోర్ నగరాల్లో ఛాత్రోన్ కీ గూంజ్ కార్యక్రమాలను నిర్వహించింది కాంగ్రెస్. ఈ కార్యక్రమం గురించి ఆ పార్టీ ఎంపీ సుఖ్‌దేవ్ భగత్ కూడా స్పందించారు. రాహుల్ చేపట్టిన ఈ కార్యక్రమం రాజకీయ వివాదాలకు పరిమితం కాకుండా, వ్యవస్థలో ఉన్న లోతైన సమస్యలను పరిష్కరించే లక్ష్యంతో సాగుతోందని అన్నారు. ప్రస్తుత వ్యవస్థ పూర్తిగా దెబ్బతిందని, దాంట్లో సమూల మార్పు తీసుకురావాలన్నదే రాహుల్ లక్ష్యమని పేర్కొన్నారు.

# నలుగురు మాజీ సీఎంలు, 7వేల మంది అరెస్ట్

దేశ రాజధానిలో సీఈసీ జ్ఞానేశ్ కుమార్?కు వ్యతిరేకంగా కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) చేపట్టిన నిరసనల్లో పాల్గొనేందుకు వచ్చిన వేలాది మందిని పోలీసులు అడ్డుకున్నారు. నిరసన చేపట్టేందుకు వచ్చిన నలుగురు మాజీ ముఖ్యమంత్రులు అరవింద్ కేజ్రీవాల్, మమతా బెనర్జీ, పినరయి విజయన్, మాణిక్ సర్కార్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వీరితో పాటు పలువురు ఇండీ కూటమి నేతలు, వామపక్ష నాయకులు, సామాజిక కార్యకర్తలను నిర్బంధించారు. మరోవైపు, జంతర్‌మంతర్‌కు వెళ్లేందుకు ప్రయత్నించిన 7వేల మందికిపైగా నిరసనకారులను అదుపులోకి తీసుకున్నట్లు దిల్లీ పోలీసులు వెల్లడించారు. ముందస్తు చర్యల్లో భాగంగా నేర చరిత్ర ఉన్న 600 మందికిపైగా వ్యక్తులను కూడా నిర్బంధించినట్లు తెలిపారు.

**దీప్కేను విమానంలోనే!**

సీజేపీ వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కేను పోలీసులు విమానంలోనే అదుపులోకి తీసుకున్నట్లు పార్టీ వర్గాలు వెల్లడించాయి. నిరసనలో పాల్గొనేందుకు ముంబయి నుంచి దిల్లీకి వచ్చిన ఆయనతో పాటు సౌరవ్ దాస్, అశుతోష్ రంకాను కూడా అదుపులోకి తీసుకున్నట్లు తెలిపాయి. అందుకు సంబంధించిన దృశ్యాలను సీజేపీ సోషల్ మీడియాలో పోస్ట్ చేసింది. తమ నాయకులను నిరసన ప్రదేశానికి వెళ్లకుండా ముందస్తు ప్రణాళికతో అడ్డుకున్నారని పార్టీ ఆరోపించింది. ఇది పౌర హక్కులను ఉల్లంఘించడమేనని విమర్శించింది.

**కేజ్రీవాల్, మమతా బెనర్జీ నిర్బంధం**

ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ తన నివాసం నుంచి జంతర్‌మంతర్‌కు బయలుదేరగా పోలీసులు అడ్డుకున్నారు. అనంతరం ఆయనను అదుపులోకి తీసుకున్నారు. ఈ సమయంలో ఆప్ కార్యకర్తలు పోలీసులను అడ్డుకునేందుకు ప్రయత్నించడంతో కొంతసేపు ఉద్రిక్తత నెలకొంది. పోలీసులు కేజ్రీవాల్‌ను ఎత్తుకుని బస్సు వద్దకు తీసుకెళ్లారు. ఆప్ ఎంపీ సంజయ్ సింగ్, దిల్లీ పార్టీ విభాగం అధ్యక్షుడు సౌరభ్ భరద్వాజ్ సహా పలువురు నేతలను కూడా అదుపులోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా కేజ్రీవాల్ మాట్లాడుతూ, ఎన్నికల్లో ఓట్ల చోరీ జరుగుతోందని ప్రధాని మోదీపై ఆరోపణలు చేశారు. దేశ యువత మేల్కొందని, అన్యాయానికి భయపడబోరని అన్నారు. సీఈసీ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. మరోవైపు, తృణమూల్ కాంగ్రెస్ అధినేత్రి, పశ్చిమ బెంగాల్ మాజీ ముఖ్యమంత్రి మమతా బెనర్జీని సౌత్ అవెన్యూ వద్ద పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. జంతర్‌మంతర్‌కు వెళ్లకుండా అడ్డుకోవడంతో ఆమె పార్టీ నేతలతో కలిసి అక్కడే బైఠాయించారు. ఈ నిరసనలో డెరెక్ ఓబ్రియన్, దోలా సేన్



సహా పలువురు తృణమూల్ నేతలు పాల్గొన్నారు. మమతా బెనర్జీ నోటికి బ్యాండేజ్ వేసుకుని నిరసన తెలిపారు. దేశంలో పరిస్థితి ఎమర్జెన్సీని మించిపోయిందని, ఇది సూపర్ ఎమర్జెన్సీలా ఉందని ఆమె విమర్శించారు. ప్రజాస్వామ్యాన్ని, దేశాన్ని కాపాడాలన్నదే తమ సందేశమని పేర్కొన్నారు.

**వామపక్ష నేతలూ అదుపులోకి**

కేరళ మాజీ ముఖ్యమంత్రి పినరయి విజయన్, త్రిపుర మాజీ సీఎం మాణిక్ సర్కార్, సీపీఎం ప్రధాన కార్యదర్శి ఎం.ఏ. బేబీ, వామపక్ష నేత బృందా కారత్‌లను కూడా పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. కేరళ భవన్ బయట నుంచి జంతర్‌మంతర్‌కు వెళ్లేందుకు ప్రయత్నిస్తున్న సమయంలో వారిని అడ్డుకున్నారు. పోలీసుల చర్యకు వ్యతిరేకంగా నేతలు నినాదాలు చేశారు. విజయన్ ఈ ఘటనపై సామాజిక మాధ్యమం ఎక్స్‌లో స్పందించారు. ప్రతిపక్ష నేతలను చూసి భయపడుతున్నందుకే పోలీసులు ప్రజాప్రతినిధులను అదుపులోకి తీసుకుని, గంటపాటు వాహనాల్లో తిప్పారని విమర్శించారు. ప్రజాస్వామ్య హక్కులపై ఇలాంటి చర్యలతో తమను భయపెట్టలేరని పేర్కొన్నారు. సీపీఐ (ఎంఎల్) లిబరేషన్ ప్రధాన కార్యదర్శి దీపాంకర్ భట్టాచార్య, సామాజిక కార్యకర్త యోగేంద్ర యాదవ్, సుప్రీంకోర్టు న్యాయవాది ప్రశాంత్ భూషణ్‌లను కూడా పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. దిల్లీని పోలీసు శిబిరంగా మార్చినప్పటికీ నిరసనల్లో పాల్గొనేందుకు ప్రజలు పెద్ద సంఖ్యలో వచ్చారని దీపాంకర్ భట్టాచార్య అన్నారు. ఒక ప్రాంతంలో నిరసనను అడ్డుకున్నా, ఉద్యమ స్ఫూర్తిని ఆపలేరని వ్యాఖ్యానించారు.

**ప్రజలను భయపెట్టి అడ్డుకోలేరు: ఖర్గే**

మరోవైపు, కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే మోదీ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ప్రజాస్వామ్య జననిగా ఉన్న వ్యవస్థను నోరు మూసిన ప్రజాస్వామ్యంగా కేంద్ర సర్కార్ మార్చివేసిందని ఆరోపించారు. బీజేపీ-ఆర్ఎస్ఎస్ పిరికితనం నేడు బయటపడిందని ఆరోపించారు. "మన యువత, విద్యార్థులు, న్యాయవాదులు, పాత్రికేయులు, సామాజిక కార్యకర్తలు, రైతు సంఘాల నాయకులు, యూట్యూబర్లు, కంటెంట్ సృష్టికర్తలు ఇలా ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్న ప్రతి ఒక్కరినీ నిర్బంధిస్తున్నారు" అంటూ పోస్ట్ చేశారు. నిర్బంధాలు, అరెస్టులు, జైళ్లు, లాఠీలు, పెల్లెట్లతో భారత ప్రజలను భయపెట్టి అడ్డుకోలేరని స్పష్టం చేశారు. నిరంకుశ పాలనపై కాంగ్రెస్ పార్టీ, ఇండీ కూటమితో కలిసి సర్వశక్తులు ఒడ్డి పోరాడుతుందని ఖర్గే చెప్పారు. "భారత స్వాతంత్ర్యం కోసం మేం మా రక్తాన్ని చిందించాం. మన ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని, ప్రతి భారతీయుడి ప్రాథమిక హక్కులను కాపాడుకోవడానికి మా శక్తివంచన లేకుండా పోరాడుతూనే ఉంటాం" అని ఖర్గే తెలిపారు.

**మోదీ, షా నడుపుతున్న నియంతృత్వ దేశం: ప్రియాంక గాంధీ**

భారత్? ఇకపై ప్రజాస్వామ్య దేశని కాదని, ప్రధాని మోదీ-అమిత్ షాలు నడుపుతున్న నియంతృత్వమని ఆరోపించారు కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ వాద్రా. "మొదట వారు 254 మంది ఎంపీలను తీవ్రంగా కొట్టి, వారి ప్రాథమిక రాజ్యాంగ హక్కులను ఉల్లంఘిస్తూ పూర్తిగా చట్టవిరుద్ధంగా నిర్బంధిస్తారు. ప్రతిపక్ష పార్టీలకు చెందిన ఇతర నిరసనకారుల పట్ల కూడా వారు అదే విధంగా ప్రవర్తిస్తారు. ఆ తర్వాత వారు జాతీయ రాజధానిని ముట్టడిస్తారు, దానికి బారికేడ్లు పెట్టి అన్ని వైపులా మూసివేస్తారు, రైళ్లు, మెట్రోలను నిలిపివేస్తారు, ఇంటర్నెట్‌ను నిలిపివేస్తారు. అన్నిచోట్లా చెక్‌పోస్టులను ఏర్పాటు చేస్తారు. నిరసన తెలిపే తమ రాజ్యాంగ హక్కును వినియోగించుకుంటున్న యువతీ యువకులను కొట్టి నిర్బంధిస్తారు. ఎన్నికల సంఘం కుమ్మక్కుతో వారు ఎన్నికలలో మోసం చేశారనడానికి, తమ ప్రభుత్వ చట్టబద్ధత బట్టబయలవుతోందని ఇది రుజువు కాకపోతే మరేమిటి? ప్రజాస్వామ్యాన్ని అణగదొక్కడానికి వారితో కుమ్మక్కవుతున్న వారందరూ దేశద్రోహానికి పాల్పడుతున్నారు" అంటూ ఆరోపణలు చేశారు.

**సుప్రీంకోర్టులో విచారణ**

దిల్లీలో సీజేపీ నిరసనల వేళ మెట్రో, రైలు సేవలు పూర్తిగా నిలిపివేయకూడదంటూ ఇచ్చిన ఆదేశాన్ని అధికారులు ఉల్లంఘించారని ఆరోపిస్తూ, వారిపై చర్యలు ప్రారంభించాలని కోరుతూ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలైంది. ఆ పిటిషన్?పై జస్టిస్ జయమాల్య బాగ్చి, వి. మోహనలతో కూడిన ధర్మాసనం ఆదివారం విచారణ చేపట్టనుంది.

## విమానంలో పైలట్ స్మిత్‌పై దాడి కేసు నమోదు చేసిన ఎన్ఐఏ




దుబాయ్ నుంచి ఇజ్రాయెల్‌కు వెళ్తున్న ఫ్లైదుబాయ్ విమానంలో భారతీయ పైలట్ కెప్టెన్ స్మిత్ మచ్చుర్‌పై కో పైలట్ కత్తితో దాడి చేసిన ఘటనపై జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఏ) కేసు నమోదు చేసింది. ఇప్పటికే ఆ ఘటనకు సంబంధించి కేసు నమోదు చేసిన అధికారులు, దాడికి దారితీసిన పరిస్థితులు, విమానాన్ని హైజాక్ చేయడానికి ప్రయత్నం జరిగిందా అనే అంశాలపై దర్యాప్తు చేయనున్నారు. అయితే స్మిత్ మచ్చుర్‌పై దాడి చేసిన ఘటనను కేంద్ర ప్రభుత్వం తీవ్రంగా పరిగణించింది. భారతీయ పైలట్‌పై దాడి జరగడం, విమానాన్ని హైజాక్ చేయడానికి లేదా కూల్చివేయడానికి ప్రయత్నం జరిగి ఉండొచ్చనే అనుమానాల నేపథ్యంలో సమగ్ర దర్యాప్తు అవసరమని భావించింది. దీంతో జాతీయ దర్యాప్తు సంస్థకు కేసును అప్పగిస్తూ ఆదేశాలు జారీ చేసింది. ఈ మేరకు ఎన్ఐఏ అక్టోబర్ 9న కేసు నమోదు చేసినట్లు అధికారులు తెలిపారు. యాంటీ హైజాకింగ్ చట్టం-2016లోని సంబంధిత నిబంధనలతో పాటు, చట్టవిరుద్ధ కార్యకలాపాల నిరోధక చట్టం (యూఏపీఏ)-1967 కింద కేసు నమోదు చేశారు. యూఏపీఏలోని సెక్షన్ 16తో పాటు సెక్షన్ 15(1)(ఏ) నిబంధనలను కూడా ఆ కేసుకు వర్తింపజేసినట్లు కేంద్ర ప్రభుత్వ ఆదేశాల్లో పేర్కొన్నారు. జాతీయ దర్యాప్తు సంస్థ చట్టం-2008 ప్రకారం, ఈ కేసులో పేర్కొన్న నేరాలు ఎన్ఐఏ విచారణ చేపట్టేందుకు వీలున్న నేరాల జాబితాలోకి వస్తాయి. దీంతో కేంద్ర ప్రభుత్వం చట్టంలోని సెక్షన్ 6లోని ఉప సెక్షన్లు 5, 8తో పాటు సెక్షన్ 8 కింద తన అధికారాలను ఉపయోగించి దర్యాప్తునకు ఆదేశించింది. ఘటన వెనుక ఏదైనా పెద్ద కుట్ర ఉందా అనే అంశాన్ని కూడా ఎన్ఐఏ పరిశీలించనుంది. కాక్‌పిట్‌లో అసలు ఏం జరిగింది, దాడికి దారితీసిన పరిస్థితులు ఏమిటి, విమానాన్ని హైజాక్ చేయాలనే ఉద్దేశం ఉందా, విమానాన్ని కూల్చివేయడానికి ప్రయత్నించారా అనే కోణాల్లో దర్యాప్తు సాగనుంది. ఈ ఘటనకు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో తీవ్ర పరిణామాలు ఉండే అవకాశం ఉందని కేంద్ర ప్రభుత్వం పేర్కొంది. అయితే కో పైలట్ దాడికి పాల్పడటానికి గల కారణాలు ఏమిటి, ఘటనకు ముందు విమానంలో ఎలాంటి పరిస్థితులు నెలకొన్నాయి అనే విషయాలపై ఇప్పటివరకు స్పష్టమైన వివరాలు వెల్లడికాలేదు. దాడి వెనుక ఉద్దేశం ఏమిటనేది కూడా తేలాల్సి ఉంది. ఆ అంశాలన్నింటినీ పరిశీలించి, ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలను వెలుగులోకి తీసుకురావడమే ఎన్ఐఏ దర్యాప్తు లక్ష్యంగా ఉండనుంది. సెప్టెంబర్ 30న దుబాయ్ నుంచి ఇజ్రాయెల్‌లోని టెల్ అవీవ్‌కు ఫ్లైదుబాయ్ విమానం ఎఫ్‌జెడ్ 1073 బయలుదేరింది. ఉదయం 7.05 గంటలకు గల్ఫ్ కాలమానం ప్రకారం ప్రయాణం ప్రారంభించింది. ఆ విమానంలో 174 మంది ప్రయాణికులు, ఆరుగురు సిబ్బంది ఉన్నారు. విమానానికి భారతీయుడైన కెప్టెన్ స్మిత్ మచ్చుర్? నాయకత్వం వహించగా, ఒమన్‌కు చెందిన వ్యక్తి కో పైలట్‌గా ఉన్నారు. విమానం జోర్డాన్-సౌదీ అరేబియా సరిహద్దు ప్రాంతం సమీపంలో ప్రయాణిస్తున్న సమయంలో అనూహ్య పరిణామం చోటుచేసుకుంది. కాక్‌పిట్‌లో కెప్టెన్ స్మిత్?పై కో పైలట్ కత్తితో దాడి చేశారు. ఆ దాడి విమానాన్ని హైజాక్ చేయడానికి లేదా దాన్ని కూల్చివేయడానికి చేసిన ప్రయత్నం అయి ఉండొచ్చని అధికారులు అనుమానిస్తున్నారు. కాక్‌పిట్‌లో జరిగిన దాడిని గుర్తించిన ప్రయాణికులు, సిబ్బంది అప్రమత్తమయ్యారు. దాడికి పాల్పడిన కో పైలట్‌ను అదుపులోకి తీసుకునేందుకు ప్రయత్నించారు. చివరకు అతడిని నిలువరించి కట్టడి చేసినట్లు సమాచారం. ఆ దాడిలో కెప్టెన్ స్మిత్ మచ్చుర్? తల, చేతులకు తీవ్ర గాయాలయ్యాయి. విమానంలో ఇతర ఫ్లైదుబాయ్ పైలట్లు కూడా ఉండటంతో వారు విమాన నియంత్రణ బాధ్యతలు చేపట్టారు. పరిస్థితిని అదుపులోకి తీసుకుని విమానాన్ని సురక్షితంగా దించారు. సౌదీ అరేబియాలోని వాయవ్య ప్రాంతంలో ఉన్న టబుక్‌లోని ప్రిన్స్ సుల్తాన్ బిన్ అబ్దుల్ అజీజ్ విమానాశ్రయానికి ఉదయం సుమారు 10.45 గంటలకు విమానం చేరుకుంది. అనంతరం దాడికి పాల్పడిన సహ పైలట్‌ను సౌదీ అధికారులు అరెస్టు చేసినట్లు కేంద్ర ప్రభుత్వ సమాచారం వెల్లడించింది.

## పాకిస్థాన్‌లో మరో దారుణం..



పాకిస్థాన్‌లో మతపరమైన మైనారిటీలపై దాడులు కొనసాగుతున్నాయి. పంజాబ్ ప్రావిన్స్‌లో దైవదూషణ ఆరోపణలతో ఓ క్రైస్తవుడి ఇల్లు, దుకాణానికి ముస్లిం మూక నిప్పుపెట్టింది. ఈ ఘటనతో భయాందోళనకు గురైన 35కు పైగా క్రైస్తవ కుటుంబాలు ప్రాణభయంతో తమ ఇళ్లను విడిచి సురక్షిత ప్రాంతాలకు పారిపోయాయి. క్రిస్టియన్ డైలీ ఇంటర్నేషనల్-మార్నింగ్ స్టార్ న్యూస్ కథనం ప్రకారం పంజాబ్ ప్రావిన్స్‌లోని షేఖుపురా జిల్లా, ఘరియల్ కలాన్ గ్రామంలో ఈ దారుణం జరిగింది. గ్రామంలో ఫార్మసీ నడుపుతున్న కమ్రాన్ మసీహ్ (40) అనే వ్యక్తి వాట్సాప్ గ్రూపుల్లో దైవదూషణకు సంబంధించిన వీడియోను షేర్ చేశాడని స్థానిక ముస్లింలు ఆరోపించారు. ఈ ఆరోపణలతో గురువారం రాత్రి పోలీసులు అతడిని అరెస్ట్ చేశారు. ఈ విషయం తెలియగానే శుక్రవారం రోజున వందలాది మంది ముస్లింలు కమ్రాన్ దుకాణం, ఇంటి వద్ద గుమిగూడారు. కొద్దిసేపటికే ఆగ్రహంతో ఊగిపోయిన కొందరు వ్యక్తులు ఆ రెండు భవనాలకు నిప్పుపెట్టారు. కమ్రాన్ అరెస్టు, ఆస్తుల ధ్వంసం వార్త తెలియగానే, గ్రామంలోని ఇతర క్రైస్తవ కుటుంబాలు మూకదాడులు జరగవచ్చనే భయంతో ఇళ్లను ఖాళీ చేసి వెళ్లిపోయినట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. కమ్రాన్‌పై దైవదూషణ చట్టంలోని ఏ సెక్షన్ల కింద కేసులు నమోదు చేశారనే దానిపై స్పష్టత లేదని ఆయన బంధువులు పేర్కొన్నారు. ఈ ఘటనతో గ్రామంలో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. క్రైస్తవుల ఆస్తులు, నివాసాలకు రక్షణ కల్పించేందుకు భారీ సంఖ్యలో పోలీసులను మోహరించినట్లు షేఖుపురా జిల్లా పోలీస్ కార్యాలయం తెలిపింది. ప్రస్తుతం పరిస్థితి సున్నితంగా ఉన్నందున, దర్యాప్తు వివరాలు వెల్లడించలేమని ఓ అధికారి తెలిపారు.

**దుర్వినియోగమవుతున్న దైవదూషణ చట్టాలు**

పాకిస్థాన్‌లో దైవదూషణ చట్టాలు తరచూ దుర్వినియోగం అవుతున్నాయని, వ్యక్తిగత కక్షలు, తగాదాల కోసం వీటిని వాడుకుంటున్నారని మానవ హక్కుల సంఘాలు ఎప్పటినుంచో ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. ముఖ్యంగా మతపరమైన మైనారిటీలే లక్ష్యంగా ఈ చట్టాలను ప్రయోగిస్తున్నారని ఆరోపిస్తున్నాయి. గత ఐదేళ్లలో దేశవ్యాప్తంగా నమోదైన 333 దైవదూషణ కేసుల్లో చాలా వరకు తప్పుడువని ఇటీవల ఓ పార్లమెంటరీ కమిటీకి అధికారులు నివేదించారు. అత్యధికంగా పంజాబ్ ప్రావిన్స్‌లోనే 116 కేసులు నమోదైనట్లు అధికారిక డేటా వెల్లడించింది. చాలా కేసుల్లో ఆరోపణలకు సరైన ఆధారాలు లేకపోవడంతో కొట్టివేసినట్లు అధికారులు కమిటీకి తెలిపారు. దైవదూషణ చట్టాల దుర్వినియోగాన్ని అరికట్టడంలో, మైనారిటీలను రక్షించడంలో పాక్ ప్రభుత్వం విఫలమవుతోందని 'వాయిస్ ఆఫ్ పాకిస్థాన్ మైనారిటీ' వంటి సంస్థలు ఆరోపిస్తున్నాయి.

## 'గెలిస్తే నిజాయతీ- ఓడితే అవకతవకలా'




ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియలో అక్రమాలు జరిగాయంటూ దిల్లీలో ప్రతిపక్షాలు, పౌర సమాజ సంఘాలు ఆందోళనలు నిర్వహిస్తున్న వేళ ఆసక్తికర పరిణామం చోటుచేసుకుంది. ఒకవైపు దీనికి నైతిక బాధ్యత వహిస్తూ ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ రాజీనామాకు డిమాండ్ చేస్తుంటే, ఎన్నికల సంఘం అలాగే సర్ ప్రక్రియకు మద్దతు ప్రకటించారు మాజీ ఐఏఎస్, ఐఎఫ్ఎస్ అధికారులు. భారత ఎన్నికల సంఘం నిష్పాక్షికతను, అలానే భారత ఎన్నికల విధానాన్ని సమర్థిస్తూ దేశానికి చెందిన 124 మంది మాజీ ఐఏఎస్, ఐఎఫ్ఎస్ అధికారుల బృందం ఒక బహిరంగ లేఖను విడుదల చేసింది. ఎలాంటి సరైన ఆధారాలు లేకుండా ఓట్ల చోరీ జరిగిందని, ఎన్నికల రిగ్గింగ్ అని ఆరోపణలు చేయడం సరికాదని వారు ఆందోళన వ్యక్తం చేశారు. తగిన సాక్ష్యాధారాలు లేకుండా ఎన్నికల్లో అక్రమాలు జరిగాయని ఆరోపించడం వల్ల ప్రజాస్వామ్య సంస్థలపై దేశ ప్రజలకు ఉన్న విశ్వాసం దెబ్బతింటుందని అన్నారు. ఆరోపణలకు విశ్వసనీయమైన ఆధారాలు ఉండాలని, అంతేకానీ నిరాధారంగా ఎన్నికలు రిగ్గింగ్‌కు గురయ్యారని ప్రచారం చేయడం ప్రమాదకరమని హెచ్చరించారు.

**నమ్మకాన్ని దెబ్బతీస్తున్నట్లే!**

దిల్లీలో శనివారం సీఈసీ రాజీనామాను డిమాండ్ చేస్తూ, ఆయనకు వ్యతిరేకంగా జరిగిన నిరసనల్లో పాల్గొనేందుకు ప్రయత్నించిన పలువురు ప్రతిపక్ష నేతలను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారిలో నలుగురు మాజీ ముఖ్యమంత్రులు కూడా ఉన్నారు. ఈ క్రమంలోనే సివిల్ సర్వెంట్ల బృందం లేఖ విడుదల చేయడం ప్రాధాన్యం సంతరించుకుంది. తాము ఏ రాజకీయ పార్టీకి చెందినవారము కాదని మాజీ అధికారులు లేఖలో స్పష్టం చేశారు. తమ ఉద్యోగ జీవితంలో ఎన్నికల నిర్వహణ, ఓటరు జాబితా తయారీ, ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలు (జుఎవీ) భద్రపరిచే స్ట్రాంగ్ రూమ్‌ల పర్యవేక్షణ వంటి బాధ్యతలను ఎన్నో సార్లు నిర్వహించామని గుర్తుచేశారు. 'అసలు ఎలాంటి ఆధారాలు లేకుండా మన ఎన్నికలను రిగ్గింగ్ అంటూ ఒక పదాన్ని పదేపదే ఉపయోగిస్తున్నారు. ప్రతిసారీ అలా అనడం ప్రజాస్వామ్యంపై మనందరికీ ఉన్న నమ్మకాన్ని దెబ్బతీస్తుంది' అని లేఖలో పేర్కొన్నారు.

**గెలిస్తే నిజాయతీ- ఓడితే అవకతవకలా?**

ఎన్నికల్లో గెలిచినప్పుడు అదే వ్యవస్థ నిజాయతీగా ఉందని, అదే ఓటమి ఎదురైనప్పుడు అక్రమాలు, అవకతవకలకు పాల్పడిందని చెప్పడం సరికాదని మాజీ అధికారులు ఈ సందర్భంగా లేఖలో ప్రస్తావించారు. 'వ్యవస్థపై మీకు అనుమానమా? లేక ఫలితంపైనా?' అని ప్రశ్నిస్తూ, తగిన ఆధారాలేం లేకుండా తప్పుడు కథనాలను ప్రచారం చేయడం వల్ల ప్రజాస్వామ్యం దెబ్బతింటుందని అన్నారు.

**బిహార్ ఎన్నికలే ఉదాహరణ!**

ఎన్నికల నిర్వహణలో వచ్చిన మార్పులకు 2025 బిహార్ అసెంబ్లీ ఎన్నికలను ఉదాహరణగా మాజీ అధికారులు పేర్కొన్నారు. బిహార్ చరిత్రలోనే తొలిసారిగా అక్కడ ఒక్క రీపోలింగ్ కూడా అవసరం లేకుండా ఎన్నికలు పూర్తయ్యాయని, 1951 తర్వాత అత్యధిక ఓటింగ్ శాతం నమోదైందని తెలిపారు. మహిళలు కూడా రికార్డు స్థాయిలో ఓటు హక్కు వినియోగించుకున్నట్లు లేఖలో గుర్తుచేశారు. అధికారులు పూర్తిగా మారిపోయినందువల్లే ఇది సాధ్యమైందని కాదని, ఎన్నికల సంఘం రూపొందించిన వ్యవస్థలో పర్యవేక్షణ, జవాబుదారీతనం ఉండటమే ఇందుకు కారణమని వివరించారు. ఇక ఈవీఎంలు, స్ట్రాంగ్‌రూమ్‌ల భద్రత గురించి ప్రస్తావించిన మాజీ అధికారులు- ప్రతి అభ్యర్థి తరఫున ఏజెంట్లు పోలింగ్ కేంద్రంలో జరిగే ప్రక్రియను గమనించగలరని, పోలైన ఓట్ల లెక్కకు సంబంధించిన సంతకం చేసిన వివరాల్ని కూడా అందుకుంటారని తెలిపారు. అభ్యర్థుల ఏజెంట్ల సమక్షంలోనే ఈవీఎంలను సీల్ చేస్తారని, ఆ సీల్స్‌పైనా వారి సంతకాలు ఉంటాయని వివరించారు. తర్వాత యంత్రాలను స్ట్రాంగ్‌రూంలో భద్రపరుస్తారని, అభ్యర్థులు లేదా వారి ప్రతినిధులు వాటి భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షించే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. .

**ముగ్గురు ఉండడం కరెక్టే**

ఎన్నికల సంఘంలో ముగ్గురు కమిషనర్లు ఉండటాన్ని కూడా మాజీ అధికారులు సమర్థించారు. 1995లో సుప్రీం కోర్టు దీనిని సమర్థించిందని, ఒకే వ్యక్తి చేతిలో అధికారం కేంద్రీకృతం కాకుండా ఉండటానికే ఈ విధానం ఉందని తెలిపారు. ముగ్గురు ఎన్నికల కమిషనర్లు ఉండటం వల్ల కీలక నిర్ణయాలపై సమష్టిగా చర్చించి నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉంటుందని, ఏకపక్షంగా నిర్ణయాలు తీసుకోలేరని అభిప్రాయపడ్డారు.

# వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారికి నవరాత్రి విశేష అలంకరణలు

**మీడియా సమావేశంలో సంఘం అధ్యక్షులు నంబూరి**

**అమలాపురం,మీ వార్త ప్రతినిధి,అక్టోబర్ 10**
దేవి నవరాత్రుల మహోత్సవములలో భాగంగా అమలాపురం మెయిన్ రోడ్ లో వేంచేసి ఉన్న శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారిని ఈనెల 11వ తేదీ నుంచి 20వ తేదీ వరకు విజయవాడ ఇంద్రకీలాద్రిపై కొలువై ఉన్న శ్రీ కనకదుర్గ అమ్మవారిని ఏపి రూపాల్లో అలంకరిస్తారో ఆయా రూపాలలో శ్రీ వాసవి మాతను కూడా అలంకరించడం జరుగుతుందని సంఘ సభ్యులు తెలిపారు.

ఈ నెల 11వ తేదీ ఆదివారం శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి అలంకారంలోనూ
12వ తేదీ శ్రీ గాయత్రీ దేవి గాను
13వ తేదీ శ్రీ అన్నపూర్ణాదేవి గాను
14వ తేదీ శ్రీ బాలా త్రిపుర సుందరి దేవి గాను
15వ తేదీ శ్రీ లలితా త్రిపుర సుందరి దేవి గాను
16వ తేదీ శ్రీ మహాలక్ష్మీ దేవి గాను
17వ తేదీ శ్రీ సరస్వతి దేవి గాను
18వ తేదీ శ్రీ దుర్గా దేవి గాను
19వ తేదీ శ్రీ మహిషాసుర మర్దని దేవి గాను
20వ తేదీ శ్రీ రాజరాజేశ్వరి దేవి గాను విశేషమైన



అలంకారాల్లో అమ్మవారు దర్శనం ఇవ్వనున్నారు ప్రతిరోజు ఉదయం సాయంత్రం... అమ్మవారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించడంతోపాటు 11వ తేదీ ఆదివారం ఉదయం 9 గంటలకు స్థానిక గాంధీ సెంటర్ (గడియార స్తంభం) వద్ద నుంచి ఆర్యవైశ్య మహిళలలు 108 కలశములతో ఊరేగింపుగా అభిషేకజలం తెచ్చి అభిషేకం చేయడం జరుగుతుందని ఆయా రోజులలో లలితా పారాయణం, ప్రవచన కార్యక్రమాలతో పాటు భజన మండలి వారిచే కోలాటం వంటి కార్యక్రమాలు జరుగుతాయని 16వ తేదీ శుక్రవారం రోజున శ్రీ మహాలక్ష్మి అమ్మవారిగా కోట్లాది రూపాయల కొత్త కరెన్సీ నోట్లతో శ్రీ మహాలక్ష్మి అమ్మవారిగా దర్శనమివ్వనున్నారని



కావున భక్తులందరూ అమ్మవారిని దర్శించి తీర్థ ప్రసాదములు స్వీకరించి అమ్మవారి కృపకు పాత్రులు కావాలని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి వైశ్య సంఘ అధ్యక్షుడు నంబూరి సత్యనారాయణమూర్తి, గౌరవ అధ్యక్షుడు యెశీదూరి వేంకట్రామయ్య కార్యదర్శి నంబూరి నరేష్, కోశాధికారి కొమ్మూరి ప్రసాద్, ఉత్సవ కమిటీ చైర్మన్ అప్పన వీరన్న, కో చైర్మన్ లు పచ్చిగోళ్ళ సోమరాజు, నూలు శ్రీనివాసు, కార్యవర్గ సభ్యులు వంకాయల కాశి, సింగంశెట్టి కుమార్, కాళ్ళకూరి కుమార్ తదితరులు మీడియా సమావేశంలో భక్తులను కోరారు.

# పార్టీ అభ్యర్థులకు లీగల్ సెల్ రక్షణ కవచంలా నిలవాలి




**తాడేపల్లి:** రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ అభ్యర్థులకు లీగల్ సెల్ రక్షణ కవచంలా, అవసరమైనప్పుడు న్యాయపరమైన ఆయుధంలా నిలవాలని వైఎస్సార్‌సీపీ స్టేట్ కోఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి పిలుపునిచ్చారు. తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో జరిగిన పార్టీ లీగల్ సెల్ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. సమావేశంలో వైఎస్సార్‌సీపీ ప్రధాన కార్యదర్శులు పొన్నవోలు సుధాకర్‌రెడ్డి, లేళ్ల అప్పిరెడ్డి, చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, పూడి శ్రీహరి, లీగల్ సెల్ స్టేట్ ప్రెసిడెంట్ మలసాని మనోహర్‌రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ సుదర్శన్‌రెడ్డి, రాష్ట్ర కమిటీ సభ్యులు, జిల్లా అధ్యక్షులు, అసెంబ్లీ నియోజకవర్గ అధ్యక్షులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సజ్జల రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ, స్థానిక సంస్థల ఎన్నికలు అత్యంత కీలకమైన దశలోకి వెళ్తున్నాయని, పార్టీ లీగల్ సెల్ ఇక సాధారణ అనుబంధ విభాగంగా కాకుండా ఎన్నికల ప్రక్రియ మొత్తాన్ని న్యాయపరంగా పర్యవేక్షించే వ్యవస్థగా పనిచేయాలని అన్నారు. రాష్ట్రంలో చట్టాలు, నిబంధనలు, ఎన్నికల వ్యవస్థలు ఉన్నప్పటికీ అవి సక్రమంగా అమలవడం లేదని ఆయన అన్నారు. 2024 ఎన్నికల తర్వాత వైఎస్సార్‌సీపీ కార్యకర్తలపై తప్పుడు కేసులు, దాడులు, వేధింపులు జరిగాయని, అలాంటి పరిస్థితుల్లో లీగల్ సెల్ కార్యకర్తలకు అండగా నిలిచిందని అభినందించారు.

### ఎస్ఐఆర్ పూర్తయ్యేలోపే ఎన్నికలకు ఎందుకు తొందర?

ఎస్ఐఆర్ ప్రక్రియలో పెద్ద సంఖ్యలో చనిపోయినవారి, డూప్లికేట్, అనర్హ ఓట్లు తొలగిస్తున్న పరిస్థితుల్లో, కొత్త ఓటర్ల జాబితా అందుబాటులోకి రాకముందే స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్లేందుకు ప్రభుత్వం తొందరపడుతోందని సజ్జల అన్నారు. ఎస్ఐఆర్ ఫైనల్ జాబితా త్వరలోనే రావాల్సి ఉన్నప్పుడు, దానికి ముందే నోటిఫికేషన్ ఇవ్వాలనే ప్రయత్నం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని ఆయన అభిప్రాయపడ్డారు. కొత్తగా ఓటు హక్కు పొందినవారిని జాబితాలో చేర్చకుండా ఎన్నికలు నిర్వహిస్తే వారి రాజ్యాంగబద్ధ హక్కు దెబ్బతింటుందని అన్నారు.

### బీసీ రిజర్వేషన్లపై స్పష్టత ఇవ్వాలి

బీసీ రిజర్వేషన్ల విషయంలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన కమిషన్ నివేదికను ప్రజలకు అందుబాటులో పెట్టకుండా శాతం నిర్ణయించడం ఏ ప్రాతిపదికన జరిగిందో వెల్లడించాలని సజ్జల డిమాండ్ చేశారు. కమిషన్ నివేదికను పబ్లిక్ డొమైన్‌లో పెట్టి, ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలకు ఆధారాలు వెల్లడించాలని అన్నారు.

### నామినేషన్ దశ నుంచే అప్రమత్తంగా ఉండాలి

స్థానిక సంస్థల ఎన్నికల్లో అసలు పోరాటం నామినేషన్ దశ నుంచే ప్రారంభమవుతుందని సజ్జల అన్నారు. కుల ధ్రువీకరణ పత్రాలు, ఎన్‌ఓసీలు, ఇతర అవసరమైన సర్టిఫికెట్లు ఇవ్వకుండా అభ్యర్థులకు ఇబ్బందులు సృష్టించే అవకాశం ఉందని, అందువల్ల ముందుగానే అన్ని డాక్యుమెంట్లు సిద్ధం చేయించాలని సూచించారు. రిజర్వేషన్లు ప్రకటించిన తర్వాత నామినేషన్లకు చాలా తక్కువ సమయం ఉండే అవకాశం ఉన్నందున, అభ్యర్థులు, ప్రత్యామ్నాయ అభ్యర్థులు, అవసరమైన లీగల్ టీమ్‌లను ఇప్పటి నుంచే సిద్ధం చేయాలని చెప్పారు.

### గ్రామం నుంచి రాష్ట్ర స్థాయి వరకు లీగల్ నెట్‌వర్క్

ప్రతి గ్రామం, మండలం, నియోజకవర్గం, జిల్లా స్థాయిలో అందుబాటులో ఉండే న్యాయవాదులను మ్యాపింగ్ చేసి, వారి కాంటాక్ట్ వివరాలను కంప్యూటరైజ్ చేయాలని సజ్జల సూచించారు. గ్రామ స్థాయి అభ్యర్థికి కూడా తనకు అవసరమైనప్పుడు ఏ న్యాయవాదిని సంప్రదించాలో ముందుగానే తెలిసేలా వ్యవస్థ ఉండాలన్నారు. జిల్లా స్థాయిలో లీగల్ వార్‌రూమ్, నియోజకవర్గ స్థాయిలో టాస్క్‌ఫోర్స్ టీమ్‌లు, రాష్ట్ర కేంద్ర కార్యాలయంలో ప్రత్యేక సమన్వయ వ్యవస్థ ఏర్పాటు చేయాలని సూచించారు. ఎక్కడైనా సమస్య తలెత్తితే వెంటనే జిల్లా నుంచి రాష్ట్ర కార్యాలయానికి సమాచారం చేరి, అవసరమైతే స్టేట్ ఎలక్షన్ కమిషన్, కోర్టులను ఆశ్రయించేలా వ్యవస్థ పనిచేయాలని చెప్పారు. సెన్సిటివ్ ప్రాంతాలు, నామినేషన్ కేంద్రాలు, పోలింగ్ కేంద్రాలు, స్ట్రాంగ్ రూమ్‌లను ముందుగానే గుర్తించి, అక్కడి పరిస్థితులపై ప్రత్యేక నిఘా ఉంచాలని సూచించారు.

### స్థానిక యుద్ధానికి సిద్ధం కండి... కార్యకర్త జోలికి ఎవరైనా వస్తే...

### ప్రతి అక్రమాన్ని రికార్డు చేయాలి

ఎన్నికల సమయంలో అధికారులు, పోలీసులు లేదా ఇతరులు చట్టవిరుద్ధంగా వ్యవహరిస్తే వాటిని ఆధారాలతో నమోదు చేయాలని సజ్జల చెప్పారు. ప్రతి ఫిర్యాదు, ప్రతి ఘటన, ప్రతి అధికారిపై వచ్చిన ఆరోపణను డిజిటల్‌గా రికార్డు చేసి, అవసరమైతే లీగల్ చర్యలకు ఉపయోగించాలన్నారు. ఫీల్డ్ స్థాయి నుంచి వచ్చే సమాచారాన్ని మీడియా, సోషల్ మీడియా, లీగల్ ప్లాట్‌ఫారమ్‌ల ద్వారా ప్రజల ముందుకు తీసుకెళ్లాలని సూచించారు.

### పార్టీ కార్యకర్తలకు లీగల్ సెల్ అండగా నిలిచింది: పొన్నవోలు

వైఎస్సార్‌సీపీ ప్రధాన కార్యదర్శి పొన్నవోలు సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ, గత రెండున్నరేళ్లుగా పార్టీ కార్యకర్తలు ఎదుర్కొన్న కేసులు, అరెస్టులు, వేధింపుల సమయంలో లీగల్ సెల్ వారికి భరోసాగా నిలిచిందన్నారు. ప్రస్తుత ప్రభుత్వ హయాంలో పోలీసులు అధికార పార్టీకి అనుకూలంగా వ్యవహరిస్తున్నారన్న ఆయన, పార్టీ కార్యకర్తలపై కేసులు పెట్టిన సందర్భాల్లో లీగల్ సెల్ వీధుల్లోనూ, కోర్టుల్లోనూ పోరాడిందన్నారు. పార్టీ కోసం కష్టకాలంలో పనిచేస్తున్న ప్రతి న్యాయవాదిని భవిష్యత్తులో పార్టీ గుర్తిస్తుందని, వారికి తగిన గౌరవం లభించేలా చూడాలని కోరారు.

### అభ్యర్థులకు న్యాయవాదులు వెన్నుముకగా నిలవాలి: చెవిరెడ్డి

వైఎస్సార్‌సీపీ ప్రధాన కార్యదర్శి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల విజయానికి లీగల్ సెల్ కీలక పాత్ర పోషించాల్సి ఉందన్నారు. కొత్తగా పోటీ చేసే అభ్యర్థులకు ఎన్నికల నిబంధనలు, నామినేషన్ ప్రక్రియపై పూర్తి అవగాహన ఉండకపోవచ్చని, అందువల్ల న్యాయవాదులు వారికి ప్రతి దశలో మార్గనిర్దేశం చేయాలని సూచించారు.

నామినేషన్ పత్రాలు నింపడం నుంచి దాఖలు చేయడం వరకు, కుల ధ్రువీకరణ పత్రాలు, నో డ్యూస్ సర్టిఫికెట్లు, ఇతర అవసరమైన పత్రాలు పొందడం వరకు లీగల్ సెల్ పూర్తి బాధ్యత తీసుకోవాలని అన్నారు. ఏ అభ్యర్థి నామినేషన్ కూడా సాంకేతిక కారణాలతో తిరస్కరణకు గురికాకుండా ముందుగానే జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు. నామినేషన్‌కు సమర్పించిన పత్రాలన్నింటినీ స్కాన్ చేసి సంబంధిత రిటర్నింగ్ అధికారులకు డిజిటల్ రూపంలో కూడా పంపితే, తర్వాత పత్రాలు లేవని చెప్పి తిరస్కరించే పరిస్థితుల్లో ఆధారంగా ఉపయోగపడుతుందని సూచించారు. నామినేషన్ తిరస్కరణ జరిగితే వెంటనే న్యాయపరంగా స్పందించి అవసరమైతే కోర్టును ఆశ్రయించాలని చెప్పారు.

ప్రతి నియోజకవర్గంలో న్యాయ సలహా కేంద్రాలు ఏర్పాటు చేసి, ఎన్నికల నిబంధనల ఉల్లంఘనలను ఎప్పటికప్పుడు ప్రజల దృష్టికి తీసుకెళ్లాలని అన్నారు. పార్టీ అభ్యర్థులకు కేసులు, అరెస్టులతో భయపెట్టే ప్రయత్నాలు జరిగినా వారికి ధైర్యం చెప్పి, చట్టపరమైన రక్షణ కల్పించాల్సిన బాధ్యత లీగల్ సెల్‌పై ఉందన్నారు. తాను కూడా అనేక కేసులు, జైలు జీవితం ఎదుర్కొన్న అనుభవాన్ని ప్రస్తావిస్తూ, కష్టాలను భయపడకుండా గట్టిగా నిలబడటం ద్వారానే రాజకీయంగా ఎదగగలమని పేర్కొన్నారు.

స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలిచే నాయకులే భవిష్యత్తులో మరింత ఉన్నత బాధ్యతలకు ఎదగగలరని అన్నారు. అభ్యర్థుల నామినేషన్లు సక్రమంగా దాఖలు కావడం నుంచి వారి గెలుపు వరకు న్యాయవాదులు వెన్నుముకగా నిలవాలి. స్థానిక సంస్థల ఎన్నికల్లో లీగల్ సెల్ ప్రధాన పాత్ర పోషించాలి అని చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి పిలుపునిచ్చారు.

### ప్రజాస్వామ్య, రాజ్యాంగ హక్కుల పరిరక్షణే ప్రధాన లక్ష్యం: మనోహర్‌రెడ్డి

లీగల్ సెల్ స్టేట్ ప్రెసిడెంట్ మలసాని మనోహర్ రెడ్డి మాట్లాడుతూ, ఈ సమావేశం సాధారణ పార్టీ సమావేశం కాదని, ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగ హక్కులను పరిరక్షించే బాధ్యతతో ఏర్పాటు చేసిన సమావేశం అని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో నామినేషన్ల దాఖలు, స్క్రూటినీ, పోలీస్ స్టేషన్లలో ఎదురయ్యే సమస్యలు, రౌడీ షీట్లు, బైండ్ ఓవర్ కేసులు తదితర అంశాల్లో న్యాయవాదులు చురుకైన పాత్ర పోషించాలని సూచించారు.

నియోజకవర్గ కమిటీలను వెంటనే పూర్తి చేసి, జిల్లా, నియోజకవర్గ స్థాయిలో టాస్క్‌ఫోర్స్‌లను ఏర్పాటు చేయాలని చెప్పారు. అవసరమైన న్యాయసహాయం 24 గంటలు అందుబాటులో ఉండేలా వ్యవస్థను బలోపేతం చేయాలని సూచించారు. లీగల్ సెల్‌లో నిజాయితీగా, కష్టకాలంలో పార్టీకి అండగా నిలిచిన వారిని ప్రోత్సహించాలని,

## ప్రకృతి సేద్యంలో దేశంలోనే ఏపీ అగ్రస్థానం

-మొదటిపేజీ తరువాయి

సాగు విధానాలను అధ్యయనం చేసేందుకు ఇతర రాష్ట్రాలు, దేశాల నుంచి ప్రతినిధులు వస్తున్నారని పేర్కొన్నారు. ప్రకృతి సేద్యంలో గుజరాత్ కంటే ఏపీ ముందంజలో ఉందని ఇటీవల ప్రధాని నరేంద్ర మోదీ స్వయంగా ప్రశంసించారని గుర్తుచేశారు. గత ఏడాదితో పోలిస్తే రాష్ట్రంలో రసాయన ఎరువుల వినియోగం 2.28 శాతం తగ్గిందని, దీనికి గాను కేంద్రం నుంచి రావాల్సిన రూ.218 కోట్ల ప్రోత్సాహకాల కోసం ఇప్పటికే లేఖ రాశామని చంద్రబాబు వెల్లడించారు. ఎల్ నినో ప్రభావాన్ని తగ్గించేందుకు అనంతపురం జిల్లాలో 10 లక్షల పంట కుంటలు, చెక్ డ్యామ్‌లు తవ్వించామని, నదుల అనుసంధానంతో వర్షాభావ పరిస్థితులను కూడా అధిగమించవచ్చని అన్నారు. కషాయం, జీవామృతం తయారీకి అవసరమైన దేశీయ ఆవుల కోసం మరిన్ని గోకులాలను నిర్మిస్తామని హామీ ఇచ్చారు. ప్రకృతి సేద్యాన్ని ముందుకు తీసుకెళ్తున్న రైతులే తనకు అసలైన స్ఫూర్తి అని, వారి కృషి అభినందనీయమని ముఖ్యమంత్రి పేర్కొన్నారు.

## అక్టోబర్ 2028 నాటికి రాజధాని పూర్తి చేయడమే లక్ష్యం

ఏపీ రాజధాని అమరావతి నిర్మాణ పనులు వేగంగా కొనసాగుతున్నాయని, ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల మేరకు 2028 అక్టోబరు నాటికి పూర్తి చేయడమే లక్ష్యమని రాష్ట్ర మంత్రి నారాయణ స్పష్టం చేశారు. ఈరోజు ఆయన రాజధాని ప్రాంతంలో పర్యటించి, ఐకానిక్ టవర్ల నిర్మాణ పనులను పరిశీలించారు. అనంతరం సీఆర్‌డీఏ, ఏడీసీఎల్ అధికారులు, కాంట్రాక్టు సంస్థల ప్రతినిధులతో సమావేశమై పనుల పురోగతిపై సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... గత నెలలో వర్షాల కారణంగా పనులకు కొంత ఆటంకం కలిగిందని, ఇప్పుడు పనులు తిరిగి వేగం పుంజుకున్నాయని తెలిపారు. ఐకానిక్ టవర్ల నిర్మాణంలో మొదటి డయాగ్రిడ్ పూర్తయిందని, ప్రతి రెండు నెలలకు 6 అంతస్తుల నిర్మాణం పూర్తయ్యేలా లక్ష్యం నిర్దేశించామని వివరించారు. ఐకానిక్ అసెంబ్లీ, హైకోర్టు ఫౌండేషన్ పనులు కూడా దాదాపుగా పూర్తయ్యాయని చెప్పారు. అధికారులు, ప్రజాప్రతినిధుల నివాస భవనాలు తుది దశకు చేరుకున్నాయని, నవంబర్ 11 తర్వాత వాటి ప్రారంభోత్సవాలు ప్రారంభిస్తామని వెల్లడించారు. ల్యాండ్ పూలింగ్ జరుగుతున్న గ్రామాల్లో ప్రస్తుతానికి స్థానిక ఎన్నికలను పెండింగ్ లో పెడుతున్నామని తెలిపారు. రాజధాని నిర్మాణంపై కొందరు అవాకులు చవాకులు పేలుతున్నారని నారాయణ మండిపడ్డారు. విమర్శలు చేసేవారు అమరావతికి వచ్చి ఇక్కడ జరుగుతున్న అభివృద్ధిని చూస్తే వాస్తవాలు తెలుస్తాయని అన్నారు. ప్రస్తుతం రాజధాని నిర్మాణ పనుల్లో 35 వేల మంది కార్మికులు పనిచేస్తున్నారని తెలిపారు. పనులను వేగవంతం చేసేందుకు ప్రతి నిర్మాణ సంస్థకు స్పష్టమైన టార్గెట్లు విధించామని పేర్కొన్నారు. ఇంటర్నేషనల్ స్పోర్ట్స్ సిటీ కోసం ల్యాండ్ పూలింగ్ చాలా వరకు పూర్తయిందని, డిసెంబర్ నాటికి రోడ్ నెట్‌వర్క్‌కు సంబంధించి సింగపూర్ మాస్టర్ ప్లాన్ సిద్ధమవుతుందని వెల్లడించారు.

## పట్టిసీమ ఫలం.. సీఎం చంద్రబాబుకు కృష్ణా డెల్టా రైతుల కృతజ్ఞతలు

- పట్టిసీమ ద్వారా నీరందించిన సీఎం చంద్రబాబును కలిసిన కృష్ణా డెల్టా రైతులు
- చంద్రబాబును 'ఏపీ వాటర్ మ్యాన్' అంటూ శాలువాతో సత్కరించిన రైతులు
- పట్టిసీమతో 11 ఏళ్లలో 500 టీఎంసీల గోదావరి నీటిని కృష్ణాకు తరలించామన్న సీఎం
- పొదుపు చేసిన కృష్ణా జలాలను రాయలసీమకు ఇచ్చామని వెల్లడి
- ఇరిగేషన్ క్యాలెండర్ ప్రకారం ప్రాజెక్టులు పూర్తి చేస్తామని హామీ



పట్టిసీమ ఎత్తిపోతల పథకం ద్వారా కృష్ణా డెల్టాకు జల భరోసా కల్పించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడికి డెల్టా రైతులు, సాగునీటి సంఘాల ప్రతినిధులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. శనివారం సచివాలయంలో రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడుతో కలిసి సీఎంను కలిసిన రైతులు.. ఆయనను శాలువాతో సత్కరించి, తమ అభిమానాన్ని చాటుకున్నారు. చంద్రబాబును 'ఏపీ వాటర్ మ్యాన్'గా, 'జలప్రదాత'గా అభివర్ణిస్తూ ప్రశంసలు కురిపించారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ.. పట్టిసీమ ద్వారా గోదావరి వరద నీటిని కృష్ణా డెల్టాకు తరలించి, అదే సమయంలో శ్రీశైలంలో పొదుపు చేసిన కృష్ణా జలాలను రాయలసీమకు అందించి అన్ని ప్రాంతాలకు న్యాయం చేశారని కొనియాడారు. కేవలం చంద్రబాబు ముందుచూపుతోనే ఇది సాధ్యమైందని, ఆయన కృషితోనే కృష్ణా డెల్టా సస్యశ్యామలమైందని అన్నారు. పట్టిసీమ ద్వారా ఇప్పటివరకు సుమారు 500 టీఎంసీల నీటిని తమ ప్రాంతానికి అందించడం చరిత్రాత్మకమని పేర్కొన్నారు. రైతుల అభినందనలకు ముఖ్యమంత్రి చంద్రబాబు స్పందిస్తూ, వారికి ధన్యవాదాలు తెలిపారు. పట్టిసీమ ద్వారా వచ్చిన నీటితో కృష్ణా డెల్టాలో సిరులు పండించిన రైతుల కృషిని ఆయన అభినందించారు. "పట్టిసీమ లిఫ్ట్ ద్వారా గత 11 ఏళ్లలో 500 టీఎంసీల గోదావరి వరద నీటిని కృష్ణా బేసిన్‌కు విజయవంతంగా తరలించాం. ఈ ప్రాజెక్టుతో సాధించిన జలవిజయం ఎంతో సంతోషాన్నిచ్చింది. ఈ ఆలోచన వెనుక ఉన్న ముఖ్య ఉద్దేశం డెల్టా రైతుల కష్టాలు తీర్చి, సంపద సృష్టించడమే," అని సీఎం వివరించారు. పట్టిసీమ విజయంతో రెండు ప్రాంతాలకు మేలు జరిగిందని చంద్రబాబు తెలిపారు. గోదావరి జలాలను కృష్ణా బేసిన్‌లో వినియోగించుకోవడం ద్వారా పొదుపు చేసిన కృష్ణా జలాలను రాయలసీమలోని సాగు, తాగునీటి అవసరాలకు మళ్లించగలిగామని చెప్పారు. దీనివల్లే రాయలసీమలో 'కియా' వంటి ప్రతిష్ఠాత్మక పరిశ్రమలకు కూడా నీటిని అందించడం సాధ్యమైందని స్పష్టం చేశారు. రాష్ట్రానికి సంపూర్ణ జల భద్రత కల్పించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని, ఇరిగేషన్ క్యాలెండర్‌ను పక్కాగా అమలు చేసి ప్రాజెక్టులను పూర్తి చేస్తామని రైతులకు భరోసా ఇచ్చారు.

## గాడిన పడుతున్న ఆర్థిక వ్యవస్థ

**విజయవాడ:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి గుడ్ న్యూస్. ఆర్థిక కష్టాలతో ఇబ్బంది పడుతున్న ఆ రాష్ట్రం ఇప్పుడు గాడిలో పడుతుంది. చంద్రబాబు దార్శనీయకమైన పరిపాలన ఆ రాష్ట్రానికి ఆయువు పట్టు లాగా మారింది. ఆయన నాయకత్వంలో ఏపీ రాష్ట్రం అనేక రంగాలలో అభివృద్ధి సాధిస్తోంది. ఇప్పుడు ఏకంగా జాతీయ సగటును మించిపోయింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఖజానాకు జీఎస్టీ వసూళ్లు ఊరట కలిగించే విధంగా ఉన్నాయి. రాష్ట్రంలో పన్ను ఆదాయం పెరుగుతున్న నేపథ్యంలో ఆర్థిక కార్యకలాపాలలో కదలిక కొనసాగుతోంది. ముఖ్యంగా 2026 సెప్టెంబర్ లో ఏపీ నెట్ జిఎస్టి వసూళ్లు జాతీయ వృద్ధి సగటును మించిపోయాయి. దీంతో రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ప్రభుత్వం సంతృప్తి వ్యక్తం చేస్తోంది. 2026 సెప్టెంబర్ నెలలో ఆంధ్రప్రదేశ్ నెట్ జిఎస్టి వసూళ్లు 3,182.87 కోట్లకు చేరుకున్నాయి. గత ఏడాది వసూళ్లు సెప్టెంబర్ నెలలో 2,789.50 కోట్లుగా ఉన్నాయి. గత ఏడాదితో పోల్చి చూస్తే వసూళ్ల వృద్ధి 14.1 సున్న శాతంగా నమోదయింది. ఇక ఇదే సమయంలో జాతీయస్థాయిలో పోస్ట్ సెటిల్మెంట్ నెట్ జిఎస్టి వృద్ధి రేటు సాగటు 8 శాతం గా ఉంది. అంటే జాతీయ సగటుతో పోల్చి చూస్తే ఏ అభివృద్ధి గణనీయంగా నమోదయింది. ఈ ఏడాది ఏప్రిల్ నుంచి సెప్టెంబర్ వరకు పరిశీలిస్తే రాష్ట్ర నెట్ జిఎస్టి వసూళ్లు 19,635.49 కోట్లకు చేరుకున్నాయి. గత ఎడాది ఇదే కాలంలో 16,760.21 కోట్లుగా వసూళ్ళు ఉన్నాయి. గత ఏడాదితో పోల్చి చూస్తే ఏకంగా 18% వృద్ధి నమోదయింది.

# కాంట్రాక్టు వైద్య, ఆరోగ్య శాఖ ఉద్యోగుల నాలుగో రోజు మౌన దీక్ష

రెగ్యులరైజేషన్‌తో పాటు 100 శాతం గ్రాస్ శాలరీ చెల్లించాలని డిమాండ్




**చింతూరు, అక్టోబర్ 9 మీ వార్త విలేకరి :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాంట్రాక్టు వైద్య, ఆరోగ్య శాఖ ఉద్యోగులు ఏపీ జేఏసీ పిలుపు మేరకు తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం చేపట్టిన నిరసనలో భాగంగా శుక్రవారం నాలుగో రోజు మౌన పోరాట దీక్ష నిర్వహించారు. చింతూరు డివిజన్ పరిధిలోని ఏరియా ఆసుపత్రి, కమ్యూనిటీ హెల్త్ సెంటర్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు చెందిన వైద్య, ఆరోగ్య, పారామెడికల్ సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఉద్యోగుల సమస్యలను గత నెల రోజులుగా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినప్పటికీ, పలుమార్లు చర్చలకు ఆహ్వానించి కూడా సమస్యల పరిష్కారంలో పురోగతి కనిపించలేదని ఉద్యోగ సంఘాల ప్రతినిధులు పేర్కొన్నారు. దీంతో తమ డిమాండ్లను ప్రజలకు, మీడియాకు తెలియజేసేందుకు మూకుమ్మడిగా అత్యవసర సేవలు సహా విధులను బహిష్కరించి నిరసన కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. తమ ప్రధాన డిమాండ్ కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయడమేనని, అప్పటివరకు 100 శాతం గ్రాస్ శాలరీ చెల్లించాలని కోరారు. విధి నిర్వహణలో ఉద్యోగి మరణిస్తే, వారి కుటుంబానికి రూ. 50 లక్షల ఎక్స్‌గ్రేషియా అందించి ఆర్థిక భరోసా కల్పించాలని డిమాండ్ చేశారు. కరోనా వంటి విపత్కర పరిస్థితుల్లో వైద్య, ఆరోగ్య సిబ్బంది తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా ప్రజలకు సేవలందించారని ప్రతినిధులు గుర్తుచేశారు. ఆ సమయంలో పలువురు సిబ్బంది ప్రాణాలు కోల్పోయారని, వారి కుటుంబాలకు తగిన ఆర్థిక సహాయం, భరోసా అందలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం శాంతియుతంగా ధర్నా, మౌన దీక్షల ద్వారా తమ నిరసనను తెలియజేస్తున్నామని, ప్రభుత్వం తమ న్యాయమైన సమస్యలను పరిష్కరించకపోతే అత్యవసర సేవలను సైతం నిలిపివేసే దిశగా ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమానికి పలు సంఘాల ప్రతినిధులు సంఘీభావం తెలిపారు. కార్యక్రమంలో శ్రీనివాస్, రామకృష్ణ, ప్రవీణ్‌కుమార్, జయలక్ష్మి, సీతయ్య, గంగరాజు, పలీన, రాజమణి తదితరులు పాల్గొన్నారు.

# సమాజంలో అభాగ్యులకు, ఆపదలో ఉన్నవారికి భరోసా కల్పిస్తూ ముందుకెళ్తున్న 'ఏలూరు శక్తి' టీమ్ మరోసారి తమ సేవాభావాన్ని చాటుకుంది.

ఏలూరు పరిధిలోని కొమడవోలు ప్రాంతంలో గత కొన్ని రోజులుగా మతిస్థిమితం కోల్పోయి, నివాసం కూడా లేకుండా రోడ్లపైనే కాలం వెళ్లదీస్తున్న ఓ నిరాశ్రయురాలైన మహిళను ఏలూరు శక్తి సభ్యులు గుర్తించి సురక్షితంగా రక్షించారు.
??ఆ అభాగ్యురాలి దయనీయ పరిస్థితిని అర్థం చేసుకున్న శక్తి టీమ్ సభ్యులు ఆమెకు తక్షణమే అండగా నిలవాలని నిర్ణయించుకున్నారు.
వెంటనే స్పందించి ఆమెకు తగిన రక్షణ కల్పిస్తూ, స్థానిక ఎన్.జి.ఓ. (చీ+టా) హోమ్ వారి వద్దకు చేర్చి సురక్షితమైన ఆశ్రయం కల్పించారు. ప్రస్తుతం ఆమెకు అక్కడ వసతితో పాటు అవసరమైన సపర్యలు అందేలా అన్ని ఏర్పాట్లు చేశారు.
ఏలూరు శక్తి టీమ్ ఇప్పటివరకు ఇలాంటి నిరాశ్రయులైన ముగ్గురు వ్యక్తులను గుర్తించి, వారిని సురక్షిత ప్రాంతాలకు చేర్చి పునరావాసం కల్పించడం విశేషం. సమాజంలో ఎవరైనా ఇలాంటి అభాగ్యులు కనిపిస్తే వారికి సాయం చేయడానికి తాము ఎప్పుడూ ముందుంటామని శక్తి టీమ్ సభ్యులు తెలిపారు. కష్టకాలంలో ఉన్నవారికి ఆపన్నహస్తం అందిస్తున్న ఏలూరు శక్తి టీమ్ సభ్యుల సేవలను స్థానికులు మరియు పలువురు ప్రముఖులు అభినందిస్తున్నారు.



# తుఫాను బాధితురాలికి 'మాతృభూమి సేవా సంఘం' అండ.

సాద గ్రామంలో కూలిన ఇల్లు..

నిత్యవసరాలు పంపిణీ చేసిన అల్లూరి జిల్లా కార్యదర్శి కరకవలస నగేష్.





**అనంతగిరి, అక్టోబర్ 10 ( మీ వార్త )** ఇటీవల సంభవించిన 'అర్నాద్' తుఫాను తీవ్రతకు సర్వస్వం కోల్పోయిన మారుమూల గ్రామ బాధితులకు తామున్నామంటూ 'మాతృభూమి సేవా సంఘం' మానవత్వాన్ని చాటుకుంది. అనంతగిరి మండలం, కొండిబ పంచాయితీ పరిధిలోని సాద గ్రామంలో తుఫాను దాటికి జన్ని కొండప్ప కుమార్తె జన్ని రాములమ్మ నివాసముంటున్న ఇల్లు పూర్తిగా కూలిపోయింది. నిలువ నీడ లేక, తినడానికి తిండి లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్న బాధితురాలి దీనస్థితిపై మాతృభూమి సేవా సంఘం తక్షణమే స్పందించింది. విషయం తెలుసుకున్న సంఘం అల్లూరి సీతారామరాజు జిల్లా కార్యదర్శి కరకవలస నగేష్ ఆధ్వర్యంలో శనివారం సాద గ్రామంలో పర్యటించి, బాధితురాలిని పరామర్శించారు. తుఫాను ధాటికి ఇల్లు కోల్పోయి రోడ్డున పడిన రాములమ్మ కుటుంబానికి సంస్థ తరపున తక్షణ సహాయంగా నిత్యవసర వస్తువులను అందజేశారు. ఈ సందర్భంగా కరకవలస నగేష్ మాట్లాడుతూ.. ప్రకృతి వైపరీత్యాల వల్ల నష్టపోయిన పేద కుటుంబాలను ఆదుకోవడమే తమ సంస్థ ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు. బాధితురాలికి ప్రభుత్వం కూడా స్పందించి తక్షణమే పక్కా గృహాన్ని మంజూరు చేయాలని, నష్టపరిహారం అందించి ఆదుకోవాలని కోరారు. ఆపదలో ఉన్న సమాచారాన్ని అందిస్తే తమ సేవా సంఘం ఎల్లప్పుడూ ముందుంటుందని స్పష్టం చేశారు. ఈ సహాయక కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి మండల ప్రధాన కార్యదర్శి మధుసూదన్, గ్రామ ప్రముఖులు అప్పలస్వామి, రాజ్ కుమార్, మూర్తి, త్రినాధ్ మజ్జి అప్పలరాజు మరియు స్థానిక గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని సేవా సంఘం నిర్వాహకులను అభినందించారు.

# తుఫాను బాధితురాలికి 'మాతృభూమి సేవా సంఘం' అండ.

సాద గ్రామంలో కూలిన ఇల్లు..

నిత్యవసరాలు పంపిణీ చేసిన అల్లూరి జిల్లా కార్యదర్శి కరకవలస నగేష్.





**అనంతగిరి, అక్టోబర్ 10 ( మీ వార్త )** ఇటీవల సంభవించిన 'అర్నాబ్' తుఫాను తీవ్రతకు సర్వస్వం కోల్పోయిన మారుమూల గ్రామ బాధితులకు తామున్నామంటూ 'మాతృభూమి సేవా సంఘం' మానవత్వాన్ని చాటుకుంది. అనంతగిరి మండలం, కొండిబ పంచాయితీ పరిధిలోని సాద గ్రామంలో తుఫాను దాటికి జన్ని కొండప్ప కుమార్తె జన్ని రాములమ్మ నివాసముంటున్న ఇల్లు పూర్తిగా కూలిపోయింది. నిలువ నీడ లేక, తినడానికి తిండి లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్న బాధితురాలి దీనస్థితిపై మాతృభూమి సేవా సంఘం తక్షణమే స్పందించింది. విషయం తెలుసుకున్న సంఘం అల్లూరి సీతారామరాజు జిల్లా కార్యదర్శి కరకవలస నగేష్ ఆధ్వర్యంలో శనివారం సాద గ్రామంలో పర్యటించి, బాధితురాలిని పరామర్శించారు. తుఫాను ధాటికి ఇల్లు కోల్పోయి రోడ్డున పడిన రాములమ్మ కుటుంబానికి సంస్థ తరపున తక్షణ సహాయంగా నిత్యవసర వస్తువులను అందజేశారు. ఈ సందర్భంగా కరకవలస నగేష్ మాట్లాడుతూ.. ప్రకృతి వైపరీత్యాల వల్ల నష్టపోయిన పేద కుటుంబాలను ఆదుకోవడమే తమ సంస్థ ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు. బాధితురాలికి ప్రభుత్వం కూడా స్పందించి తక్షణమే పక్కా గృహాన్ని మంజూరు చేయాలని, నష్టపరిహారం అందించి ఆదుకోవాలని కోరారు. ఆపదలో ఉన్న సమాచారాన్ని అందిస్తే తమ సేవా సంఘం ఎల్లప్పుడూ ముందుంటుందని స్పష్టం చేశారు. ఈ సహాయక కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి మండల ప్రధాన కార్యదర్శి మధుసూదన్, గ్రామ ప్రముఖులు అప్పలస్వామి, రాజ్ కుమార్, మూర్తి, త్రినాధ్ మజ్జి అప్పలరాజు మరియు స్థానిక గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని సేవా సంఘం నిర్వాహకులను అభినందించారు.

## తిరుమల పారిజాత గిరి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానానికి పోటేత్తిన భక్తులు

**జంగారెడ్డిగూడెం, అక్టోబర్ 10 ( మీ వార్త ప్రతినిధి ):** శనివారం కావడం తో శ్రీ స్వామివారికి ప్రీతికరమైన రోజు కావడంతో వేకు జామున నాలుగు గంటల 30 నిమిషాలకు సుప్రభాత సేవ, తోమాల సేవ, ఆరాధన, తీర్థ ప్రసాద గోష్టి, బాలభోగ నివేదన అనంతరం శ్రీ స్వామివారికి విశేషమైన అలంకరణలతో భక్తులకి ప్రత్యేక దర్శనాలు కల్పించారు ఆలయ అర్చకులు నల్లూరు రవికుమార్ ఆచార్యులు, ఉదయం 6 గంటల నుండి ఆలయ గార్డెన్ మార్గంలో భూ వరాహస్వామి దర్శనం అనంతరం కంకణదారులతో ఏడుకొండలు కాలినడకన గోవింద నామస్మరణ తో ఆలయం మారుమోగింది భవాని, అయ్యప్ప స్వామిలు భక్తులు విశేషమైన సంఖ్యలో శ్రీ స్వామివారి ఏడుకొండలు గోవింద నామస్మరణతో కాలినడకన దుర్గాభవాని అమ్మవారి భజనలు చేసుకుంటూ కొండపైకి వెళ్లి క్యూ లైన్ , శ్రీస్వామివారికి ప్రత్యేక దర్శనం కల్పించుకున్నారు ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ అల్లూరి రామకృష్ణ ధర్మకర్తలు సభ్యులు ఆలయ కార్య నిర్వహణ అధికారి భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఉచిత దర్శనం ఉచిత ప్రసాద వితరణ ఉచిత అన్న ప్రసాద వితరణ అత్యంతవైభవం గా జరిపించినారు ఈ రోజున దాతలు మరియు ఆలయం తరుపున అన్న ప్రసాద వితరణ జరిపించి ఉన్నారు శ్రీ గుళ్లపూడి శ్రీనివాసరావు గారు కుటుంబం సభ్యులు శ్రీనివాసపురం గ్రామం నికి చెందిన వారు వారికీ శ్రీస్వామివారి శేష వస్త్రాలు ప్రసాదాలు వేద పండితులు ఆశీస్సులతో సన్మానించారు ఆలయ అర్చకులు రవికుమార్ ఆచార్యులు ఈరోజు ఆలయం ఆదాయం పూజా టిక్కెట్ల ద్వారా ప్రసాదాలు ద్వారా విరాళాల ద్వారా అన్నదాన విరాళాల ద్వారా 1,49, 900=00 ఆదాయం వచ్చినట్లు ఆలయ కార్య నిర్వహణ అధికారి మానికల రాంబాబు తెలియజేశారు ఈ పూజా కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త మండలి చైర్మన్ అల్లూరి రామకృష్ణ, అన్నప్రగడ వీర రాఘవరావు, కోప్పుల నాగ సురేంద్ర, కన్నా కృష్ణ, ముప్పిడి భాను, వడిగళ్ల కుమారి, మరియు అభివృద్ధి కమిటీ చైర్మన్ అబ్బిన దత్తాత్రేయ, పేరిచర్ల జగపతి రాజు, రెడ్డి రంగప్రసాద్, వాసవి సాయి నగేష్ మొదలు వారు పాల్గొన్నారు అని ఈవో ఎం రాంబాబు తెలిపారు



## రాజోలు ఎస్సీ బోయ్స్ హాస్టల్ నిర్మాణ పనులు ఎక్కడేసిన గొంగళి అక్కడే అన్నట్లు ఉన్నాయి..

**రాజోలు, అక్టోబర్ 10** నిబంధనలకు విరుద్ధంగా టెండర్ లేకుండా కూల్చేసిన రాజోలు ఎస్సీ బోయ్స్ హాస్టల్ పునర్నిర్మాణం పనులు ఎక్కడేసిన గొంగళి అక్కడే అన్నట్లు ఉన్నాయి. హాస్టల్ నిర్మాణ పనులను ప్రారంభించాలని రాజోలు నియోజకవర్గ దళిత సంఘాల జేఏసీ చేపట్టిన ఉద్యమాలను చల్లార్చడానికి ఆగస్ట్ నెలలో సోయిల్ టెస్ట్ అంటూ కాలయాపన చేశారు. దళిత సంఘాల జేఏసీ ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తుందని భావించిన అధికారులు ఆగస్ట్ నెలలో ఒక ట్రక్కు ఇసుక, ఒక ట్రక్కు కంకర తో పాటుగా నిర్మాణ స్థలంలో నీటి బోర్ ను వేసి చేతులు దులిపేసుకున్నట్లు కనబడుతుంది. హాస్టల్ నిర్మాణ పనులు చేపట్టాలని చేస్తున్న ఆందోళనల దృష్టి మరల్చడానికి కంటి తుడుపు చర్యలు అధికారులు చేపట్టినట్టు తెలుస్తుంది. స్థానిక ఎన్నికలు నిర్వహించడానికి ఎన్నికల కోడ్ అమల్లోకి వస్తే నిర్మాణ పనులు ఇక అటకెక్కినట్లేనని సర్వత్రా అభిప్రాయాలు వెల్లడౌతున్నాయి. ముందస్తు పక్కా ప్రణాళిక ప్రకారమే ఎన్నికల కోడ్ వచ్చే వరకూ హాస్టల్ నిర్మాణ పనుల జాప్యం చేసి ఎన్నికల కోడ్ సాకుతో నిర్మాణ పనులు వాయిదా వేయడానికి కుటిల రాజకీయ ఎత్తుగడలు వేసి నాయకులను మబ్బే పట్టే ప్రయత్నం చేసినట్టు ప్రజల నుండి విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇప్పటికే హాస్టల్ నిర్మాణ పనులు విష్యంలో ఎస్సీ సామాజిక వర్గ నాయకుల్లో విభేదాలు సృష్టించి ఒక వర్గాన్ని అనుకూలంగా మార్చుకోవడంతో నిర్మాణ పనులు కొండెక్కినట్లు కనబడుతున్నాయి. లోతుగా విశ్లేషణ చేస్తే ఏదిఏమైనా పేద విద్యార్థులు చదువుకోవడానికి మహనీయులు ఏర్పాటు చేసిన హాస్టల్ ను నిర్వీర్యం చేసే ఎత్తుగడలా కనబడుతుంది. త్వరలో దళిత సంఘాల జేఏసీ నాయకులు హాస్టల్ నిర్మాణ పనులు ప్రారంభం కోసం జిల్లావ్యాప్తంగా ఉద

## ప్రజలకు విజయదశమి శుభాకాంక్షలు తెలిపిన ఏపీ స్పోర్ట్స్ అథారిటీ డైరెక్టర్ కొవ్వసు జగదీశ్వరి




**పోలవరం మీ వార్త అక్టోబర్ 10** విజయదశమి పర్వదినం సందర్భంగా ప్రజలందరికీ ఆంధ్రప్రదేశ్ స్పోర్ట్స్ అథారిటీ డైరెక్టర్ కొవ్వసు జగదీశ్వరి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. దుర్గమ్మ ఆశిస్సులతో ప్రతి ఒక్కరి జీవితాల్లో సుఖసంతోషాలు వెల్లివిరియాలని, అష్టైశ్వర్యాలు సిద్ధించాలని ఆకాంక్షించారు. ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, ఆనందోత్సాహాలతో జీవించాలని, ప్రతి అడుగులో విజయం సాధించాలని కోరుకున్నారు. అమ్మవారి కృపతో ప్రతి కుటుంబంలో సంతోషాలు నిండాలని, విజయదశమి అందరి జీవితాల్లో కొత్త వెలుగులు నింపాలని ఆమె ఆకాంక్షించారు.

## శ్రీసర్వమంగళ దేవి నవరాత్రి మహోత్సవాలు





అమలాపురం, మీ వార్త ప్రతినిధి, అక్టోబర్, 10 అమలా పురం పట్టణం శివాలయం రోడ్ లో వున్న శ్రీసర్వ మంగళ రామలింగేశ్వర ప్రసన్నాశీజనేయ షిర్డీ సాయి స్వామి వారి ఆలయంలో శ్రీ సర్వ మంగళాదేవి నవరాత్రి మహోత్సవములు 11వతేదీ ఆదివారం నుండి 20వతేదీ మంగళ వారం వరకు ఆలయ కమిటీఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించనున్నారు. ఆలయ కమిటీ చైర్మన్ మరియు అను వంశిక ధర్మకర్త మాచి రాజు రవి కుమార్ -నాగ వల్లి దంపతులుమరియు వారి కుటుంబ సభ్యులు ఆధ్వర్యంలో జరుగును. నవ రాత్రుల్లోప్రతిరోజు భక్తులు అలంకారములుచేయించెదరు. 11వతేది ఆదివారం శ్రీ సర్వ మంగళాదేవి, 12వతేదీ సోమవారం శ్రీ బాల త్రిపుర సుందరిదేవి, 13గాయత్రీ దేవి, 14శ్రీ అన్నపూర్ణ దేవి, 15శ్రీ లలితాత్రిపుర సుందరి దేవి, 16శ్రీ సరస్వతి దేవి, 17శ్రీ మహా లక్ష్మి దేవి, 18శ్రీ దుర్గా దేవి 19మహిషా మార్ధని దేవి, 20శ్రీ రాజరాజేశ్వరి దేవి అలంకారాల్లో అమ్మవారు భక్తులకు దర్శనమిస్తారు. ప్రతి రోజుఉదయం6గంటలకు అమ్మవారికి అభిషేకము, 9గంటలనుండి కుంకుమ పూజ, ప్రసాదవితరణ జరుగును. 20వ తేదీ మంగళ వారం సాయంత్రం 6గంటలకువిజయదశమి పర్వదినాన శమి పూజ, 26వ లక్ష రుద్రాక్ష పుస్తకపూజ, బాబా వారికీ, సంధ్యా హరతి జరుగును. నవ రాత్రి మహోత్సవాలకు ఆలయ చైర్మన్ మరియు కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేసినట్టు ఆలయ పి ఆర్ ఓ -గారపాటి పండుబాబు తెలిపారు.

## భీమవరంలో ప్రపంచ డిస్లెక్సియా అవగాహన సదస్సు, ర్యాలీ




**భీమవరం, అక్టోబర్ 9 (మీ వార్త ప్రతినిధి)** ప్రపంచ డిస్లెక్సియా అవగాహన దినోత్సవాన్ని పురస్కరించుకుని భీమవరం అల్లూరి సీతారామరాజు మున్సిపల్ హైస్కూల్ నందు ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. పశ్చిమ గోదావరి జిల్లాలో భవిత కేంద్రాల ద్వారా దివ్యాంగుల పిల్లలకు సేవలు అందిస్తున్న ప్రత్యేక ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఏపీసీ పి. శ్యాంసుందర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రశస్తా యాప్, దీక్షా యాప్ లోని ఇంక్లూజివ్ ఎడ్యుకేషన్ అంశాలపై ఉపాధ్యాయులకు వివరణాత్మక అవగాహన కల్పించారు. భవిత కేంద్రంలో సమగ్ర శిక్ష ద్వారా దివ్యాంగ పిల్లలకు అందిస్తున్న సేవా కార్యక్రమాలను వివరించారు. దివ్యాంగుల పిల్లల సంక్షేమం కోసం నిస్వార్థంగా కృషి చేస్తున్న ప్రత్యేక ఉపాధ్యాయులను ఏపీసీ శ్యాంసుందర్ అభినందించారు. సమావేశం అనంతరం పాఠశాల ఆవరణలో ప్రపంచ డిస్లెక్సియా అవగాహన ర్యాలీ నిర్వహించారు. దీనికి ముఖ్య అతిథిగా హాజరైన శ్యాంసుందర్ మాట్లాడుతూ, 21 రకాల వైకల్యాల్లో డిస్లెక్సియా ఒకటని, ఇది ఒక రకమైన అభ్యసనా వైకల్యమని తెలిపారు. పిల్లల్లో చిన్న వయసులోనే ఈ సమస్యను గుర్తించి, ప్రత్యేక శిక్షణ, సరైన తోడ్పాటు అందిస్తే వారిలో అద్భుతమైన అభివృద్ధిని సాధించవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో పశ్చిమ గోదావరి జిల్లా సమగ్ర శిక్ష సహిత విద్య సమన్వయకర్త టి. శ్రీనివాసరావు, వివిధ మండలాలకు చెందిన ప్రత్యేక ఉపాధ్యాయులు, పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# కూటమి పాలన పై ప్రజలు సంతృప్తిగా ఉన్నారు

## గంధం పల్లంరాజు

## గొల్లపల్లి అమూల్య

**సెప్టెంబర్ 06, రాజోలు** నియోజకవర్గంలో వివిధ కార్యక్రమాలలో పాల్గొనడానికి విచ్చేసిన జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి గౌరవనీయులు శ్రీ గంధం పల్లం రాజు గారు స్థానిక తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ శ్రీమతి గొల్లపల్లి అమూల్య గారితో కలిసి నియోజకవర్గంలో పర్యటించారు. ఈ క్రమంలో సఖినేటిపల్లి మండలం సఖినేటిపల్లి లంక గ్రామంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కొండా కిషోర్ గారి ఇంటి వద్ద చిట్ చాట్ గా టీ తాగుతూ కూటమి శ్రేణులతో ముచ్చటించారు. ఈ సందర్భంగా కూటమి పరిపాలనపై ప్రజలు ఎలాంటి భావన వ్యక్తం చేస్తున్నారని సంక్షేమం అభివృద్ధి కార్యక్రమాలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా నేతల ఇరువురు మాట్లాడుతూ వైఎస్ఆర్సిపి రాక్షస పాలన అంతం చేసి ప్రజలు ఏర్పాటు చేసుకున్న ప్రజా ప్రభుత్వం కూటమి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమం అభివృద్ధి కార్యక్రమాలపై రాష్ట్ర ప్రజలంతా సంతృప్తిగా ఉన్నారని రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా కూటమి శ్రేణులు విజయ బాహుటా ఎగరవేయాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పార్టీ



నిర్ణయించిన "రెండేళ్ల నమ్మకం – అభివృద్ధి సంక్షేమం" పేరుతో నిర్వహిస్తున్న ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేస్తూ జిల్లాలో రెండవ స్థానంలో నిలవడానికి కష్టపడిన కార్యకర్తలు అందరికీ అభినందనలు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షులు పప్పుల శివప్రసాద్ గారి ఆధ్వర్యంలో నాయకులు పులగం రమేష్, పప్పుల రమేష్, రేపూరి యేసు నరసింహరాజ, పడాల శంకరం, పడాల నాగబాబు, రేపూరి వాసు, పడాల రమేష్, బొక్కా సూర్యనారాయణ, మార్గని ఏడుకొండలు, పడాల రాంబాబు, చింతా పండు, నిమ్మన సూర్యనారాయణ, ముచ్చర్ల వెంకటేష్, గొల్ల జస్పాల్, చిగురుపాటి ఆనంద్, జిల్లెళ్ళ ప్రసాద్, వాస్కూరి సత్తిబాబు, అడబాల శ్రీను, ముచ్చర్ల రాంబాబు, కడిమి సూరమ్మ, పడాల శ్రీనివాస్, ముత్యాల చంటిబాబులు, ఆరేపల్లి ఏసుబాబు, దూలం వెంకన్న, పిప్పళ్ళ ఏసుబాబు, ఎర్రంశెట్టి వెంకటనారాయణ, బాధరాల సతీష్, భూపతిరాజు వరప్రసాద్ రాజు, మెర్ల రామలింగేశ్వరరావు, పెంటపాటి సాయి మొదలగు కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కార్పొరేట్ సెలూన్లను అరికట్టాలని ఎమ్మెల్యేకు నాయీబ్రాహ్మణులు వినతి

**భీమవరం ; అక్టోబర్ 10 మీ వార్త జిల్లా ప్రతినిధి.** నాయీబ్రాహ్మణుల కులవృత్తిని పరిరక్షించాలని, కార్పొరేట్ సెలూన్లకు సంబంధించిన సమస్యలపై చర్యలు తీసుకోవాలని భీమవరం నాయీబ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్ష, కార్యదర్శులు వేపాడ పెద్దిరాజు, కోడూరి రామకృష్ణ కోరారు. ఎమ్మెల్యే కార్యాలయంలో భీమవరం నాయీబ్రాహ్మణ సేవా సంఘ సభ్యులు ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు)ను కలిసి వినతిపత్రాన్ని అందించారు. వారు మాట్లాడుతూ భీమవరం ప్రాంతంలో నాయీబ్రాహ్మణులు తరతరాలుగా తమ కులవృత్తినే ఆధారంగా చేసుకొని జీవనం సాగిస్తున్నారన్నారు. ప్రస్తుతం ఇతర వర్గాలకు చెందిన వ్యక్తులు సెలూన్లు నిర్వహిస్తూ ఇతర రాష్ట్రాల నుండి నాయీబ్రాహ్మణ కులానికి చెందని వ్యక్తులను పనివారిగా తీసుకువచ్చి ఈ వృత్తిలోకి ప్రవేశించడంతో తరతరాలుగా ఈ వృత్తినే నమ్ముకున్న నాయీబ్రాహ్మణ కుటుంబాల జీవనోపాధిపై ప్రభావం పడుతుందన్నారు. నాయీబ్రాహ్మణుల సంప్రదాయ వృత్తిని పరిరక్షించేందుకు నిబంధనలకు అనుగుణంగా తగిన చర్యలు తీసుకోవాలని, కార్పొరేట్ సెలూన్లకు అనుమతులు ఇచ్చే విషయంలో నాయీబ్రాహ్మణుల జీవనోపాధి, వృత్తి ప్రయోజనాలను పరిగణనలోకి తీసుకోవాలని కోరారు. ప్రభుత్వం దృష్టికి మా విజ్ఞప్తిని తీసుకువెళ్లి అసెంబ్లీలో మా సమస్యలపై మాట్లాడి తగిన చర్యలకు సహకరించాలని వారు కోరారు. సంఘం వైస్ ప్రెసిడెంట్ సారిక కనకదుర్గారావు, జాయింట్ సెక్రటరీ నడికూరి



మనోహర్, గౌరవాధ్యక్షులు మల్లువలస పెద్దిరాజు, పొట్నూరి శ్యామ్, సాంబ్రాణి సాయి, తుందుర్రు ఏసు, బల్లంకి రాజేష్ తదితరులు పాల్గొన్నారు

# పరిశుభ్రత.. ప్రజారోగ్యంపై ప్రత్యేక దృష్టి..

## సైకిల్‌పై క్షేత్రస్థాయి ఆకస్మిక పర్యటన చేసిన మంత్రి నిమ్మల రామానాయుడు

**పాలకొల్లు అక్టోబర్ 10 మీ వార్త జిల్లా ప్రతినిధి.** పాలకొల్లు, పట్టణంలో పారిశుధ్య నిర్వహణ, ప్రజారోగ్య పరిరక్షణకు ప్రాధాన్యమిస్తూ మంత్రి నిమ్మల రామానాయుడు శనివారం తెల్లవారుజామున ఆకస్మికంగా క్షేత్రస్థాయి పర్యటన చేశారు. తన నివాసం నుంచి సైకిల్‌పై మున్సిపల్ కార్యాలయానికి చేరుకున్న ఆయన.. పారిశుధ్య కార్మికుల విధుల నిర్వహణ తీరును స్వయంగా పరిశీలించారు. కార్మికులతో మాట్లాడి, పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు సమష్టిగా కృషి చేయాలని సూచించారు.అనంతరం సైకిల్‌పై టిడ్కో గృహాల కాలనీకి చేరుకున్న మంత్రి.. అక్కడ పారిశుధ్య పరిస్థితులు, మంచినీటి సరఫరా, చేపడుతున్న పనుల పురోగతిని పరిశీలించారు. కాలనీలోని వివిధ ప్రాంతాల్లో పర్యటించి క్షేత్రస్థాయి పరిస్థితులను తెలుసుకున్నారు. సంబంధిత అధికారులను వివరాలు అడిగి





తెలుసుకోవడంతోపాటు, స్థానికులతో మాట్లాడి వారి సమస్యలను ఆరా తీశారు.ఈ సందర్భంగా మంత్రి నిమ్మల మాట్లాడుతూ.. పాలకొల్లు ప్రజలు ఆరోగ్యంగా, సుఖసంతోషాలతో జీవించేందుకు పరిసరాల పరిశుభ్రత, పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలిపారు. దశాబ్దాలుగా పట్టణాన్ని వేధిస్తున్న డంపింగ్ యార్డు సమస్యకు శాశ్వత పరిష్కారం చూపే దిశగా చర్యలు చేపట్టామన్నారు. 12వ వార్డు సూర్యతేజ నగర్‌లోని డంపింగ్ యార్డులో కొండల్లా పేరుకుపోయిన 76 వేల మెట్రిక్ టన్నుల చెత్తను తొలగించినట్లు వెల్లడించారు. ఎడ్లబజారు ప్రాంతంలో జరుగుతున్న చెత్త తొలగింపు పనులు రెండు మూడు నెలల్లో పూర్తవుతాయని భవిష్యత్తులో పట్టణంలో ఎక్కడా చెత్త పేరుకుపోకుండా అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని మంత్రి తెలిపారు. పారిశుధ్య నిర్వహణలో అధికారులు, కార్మికులు బాధ్యతతో పనిచేయాలని సూచించారు. పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో ప్రజలు కూడా భాగస్వాములు కావాలని, చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకుండా సహకరించాలని కోరారు.

# నరసాపురం నియోజకవర్గ వ్యాప్తంగా అభివృద్ధి పరుగు..

## పలు గ్రామాల్లో నిర్మాణాలకు శ్రీకారం చుట్టిన విప్ శ్రీ బొమ్మిడి నాయకర్...

## నరసాపురం నియోజకవర్గంలో 'పల్లె పండుగ 3.0'.. ముమ్మరంగా మౌలిక వసతుల కల్పన...

## గ్రామీణ సదుపాయాలకే పెద్దపీట.. నరసాపురం నియోజకవర్గంలో కోట్లాది రూపాయల అభివృద్ధి పనులు ప్రారంభం

**నరసాపురం అక్టోబర్ 10 మీ వార్త జిల్లా ప్రతినిధి.** 'పల్లె పండుగ 3.0' కార్యక్రమంలో భాగంగా శనివారం నరసాపురం నియోజకవర్గంలో అభివృద్ధి కార్యక్రమాలు ముమ్మరంగా కొనసాగాయి. రాష్ట్ర ప్రభుత్వ విప్, శాసనసభ్యులు బొమ్మిడి నాయకర్ నియోజకవర్గంలోని లిఖితపూడి, మొగల్తూరు, జగన్నాధపురం, పాతపాడు, కాళీపట్నం తూర్పు, ముత్యాలపల్లి, పేరుపాలెం సౌత్, పేరుపాలెం నార్త్, రామనపాలెం, పసలదీవి, వేములదీవి వెస్ట్ మరియు మర్రితిప్ప తదితర గ్రామాల్లో విస్తృతంగా పర్యటించి కోట్లాది రూపాయల అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు.ఇందులో భాగంగా, రవాణా సదుపాయాలను మెరుగుపరచడం మరియు పాడి రైతుల సంక్షేమమే లక్ష్యంగా.. లక్షలాది రూపాయల నిధులతో నూతనంగా నిర్మించనున్న సీసీ రహదారులు, మినీ గోకులం షెడ్ల పనులకు పలు గ్రామాల్లో ఆయన శంకుస్థాపన చేశారు. స్థానికులు దహన సంస్కారాల సమయంలో పడుతున్న ఇబ్బందులకు శాశ్వత పరిష్కారం చూపుతూ.. లిఖితపూడి, పాతపాడు, కాళీపట్నం తూర్పు, ముత్యాలపల్లి, పేరుపాలెం నార్త్ మరియు రామనపాలెం గ్రామాల్లో నూతనంగా నిర్మించిన




స్మశానవాటికలను బొమ్మిడి నాయకర్ ప్రారంభించారు. ప్రతి ఒక్కరికీ తుది వీడ్కోలు అత్యంత గౌరవప్రదంగా, ఎలాంటి ఆటంకాలు లేకుండా జరగాలన్న ఉద్దేశ్యంతోనే ఈ సున్నితమైన సమస్యపై ప్రత్యేక దృష్టి సారించి, ఈ స్మశానవాటికలను వేగవంతంగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చారు.

గ్రామాల్లో ప్రజల కనీస అవసరాలను గుర్తించి, ప్రతి గ్రామానికీ మెరుగైన మౌలిక సదుపాయాలు అందించడమే కూటమి ప్రభుత్వ ప్రథమ ప్రాధాన్యత అని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి పొత్తూరి రామరాజు మరియు పేరుపాలెం (నార్త్) జనసేన పార్టీ



వైస్ ప్రెసిడెంట్ అంద్రాజు వెంకట్, టిడిపి బిజెపి నాయకులు జనసైనికులు వీర మహిళలు తదితరులు పాల్గొన్నారు

# గ్రామీణ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

## ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్



**కృత్తివెన్ను అక్టోబర్ 10(మీ వార్త ప్రతినిధి)** కృత్తివెన్ను మండలం నిడమర్రు పంచాయతీ పరిధిలోని పోడు, మాట్లం గ్రామాల్లో రూ.68.60 లక్షల నిధులతో నూతనంగా నిర్మించిన విలేజ్ హెల్త్ క్లినిక్ కేంద్రాలను పెడన శాసనసభ్యులు శ్రీ కాగిత కృష్ణ ప్రసాద్ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ.. ప్రజల ఆరోగ్యానికి కూటమి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో నివసించే ప్రజలకు సైతం నాణ్యమైన ప్రాథమిక వైద్య సేవలు అందుబాటులో ఉండేలా ప్రభుత్వం అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పిస్తోందని పేర్కొన్నారు. ప్రజల ఆరోగ్య పరిరక్షణతో పాటు గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, అధికారులు, గ్రామస్తులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ముమ్మిడివరం సర్కిల్ పోలీస్ స్టేషన్ తనిఖీ చేసిన ఐజి అశోక్ కుమార్



**ముమ్మిడివరం. అక్టోబర్ 10. మీ వార్త** .ముమ్మిడివరం సర్కిల్ ఇన్స్పెక్టర్ కార్యాలయం ను ఏలూరు రేంజ్ ఐ.జి జి.వి.జి అశోక్ కుమార్ శనివారం తనిఖీ చేశారు.ఐ.జి అశోక్ కుమార్ కు స్వాగతం పలికిన ఎస్పీ రాహుల్ మీనా,డి.ఎస్.పి ప్రసాద్,సి.ఐ మోహన్ కుమార్ లు.సి.ఐ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన కమ్యూనిటీ పోలీసింగ్ పని తీరును పరిశీలించి ఆఫీస్ రికార్డ్ లను తనిఖీ చేసి సంతృప్తి వ్యక్తం చేసిన ఐ.జి అశోక్ కుమార్.ఈ కార్యక్రమంలో ముమ్మిడివరం ఎస్సై బి. శివకృష్ణ, ఐ. పోలవరం ఎస్సై ఎంవివి. రవీంద్రబాబు లతోపాటు మూడు స్టేషన్లకు చెందిన పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# అరకు నియోజకవర్గ ఎన్నికల కో-ఆర్డినేషన్ కమిటీ సభ్యుడిగా మురళి కి అవకాశం.

## పవన్ కళ్యాణ్‌కు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపిన జనసేన మురళి



**అనంతగిరి,అక్టోబర్ 10 ( మీ వార్త )** జనసేన పార్టీ అధినేత,ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్,తనపై నమ్మకంతో అరకు నియోజకవర్గ ఎన్నికల కో-ఆర్డినేషన్ కమిటీ సభ్యుడిగా అవకాశం కల్పించినందుకు అనంతగిరి మండల జనసేన పార్టీ అధ్యక్షుడు చిట్టం మురళి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.2014 నుంచి జనసేన పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్నానని,మారుమూల గిరిజన గ్రామాల్లో తాగునీరు,రహదారులు,భూమి హక్కులు వంటి ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం పనిచేస్తున్నానని పేర్కొన్నారు.తనకు అప్పగించిన బాధ్యతను నిబద్ధతతో నిర్వహిస్తూ,రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో జనసేన విజయమే లక్ష్యంగా అరకు నియోజకవర్గంలోని ప్రతి మండలం, పంచాయతీలో పార్టీని బలోపేతం చేస్తానని తెలిపారు.జనసైనికులు,వీర మహిళలు,కూటమి నాయకులతో సమన్వయం చేసుకుంటూ పార్టీ విజయానికి కృషి చేస్తానన్నారు.పదవుల కంటే బాధ్యతలే ముఖ్యం..ప్రజాసేవే ప్రధాన లక్ష్యం అని పేర్కొంటూ,పవన్ కళ్యాణ్ తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని చిట్టం మురళి స్పష్టం చేశారు.

# కొండుప్రోలు అగ్నిప్రమాద బాధిత కుటుంబానికి వడ్డీ రఘురాం రూ.10 వేలు ఆర్థిక సాయం





**తాడేపల్లిగూడెం రూరల్, అక్టోబర్ 10 (మీ వార్త ప్రతినిధి)** తాడేపల్లిగూడెం మండలం కొండుప్రోలు గ్రామానికి చెందిన కొండేపూడి సుశీల తాటాకుల ఇల్లు అగ్నిప్రమాదంలో పూర్తిగా దగ్ధమైంయ్యింది.ఇంట్లోని వస్తువులు కూడా కాలిపోవడంతో ఆమె కుటుంబం ఆర్థికంగా తీవ్రంగా నష్టపోయింది.విషయం తెలుసుకున్న తాడేపల్లిగూడెం నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ ఇంచార్జ్ వడ్డీ రఘురామ్ నాయుడు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని కాలిపోయిన ఇంటిని పరిశీలించారు. ప్రమాద తీరు, జరిగిన నష్టాన్ని బాధిత కుటుంబాన్ని అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి, రూ.10,000 ఆర్థిక సహాయం అందజేశారు. కష్టకాలంలో ఆందోళన చెందవద్దని, అండగా ఉంటామని భరోసా కల్పించారు.ప్రకృతి వైపరీత్యాలు, ప్రమాదాలు జరిగినప్పుడు బాధితులకు అండగా నిలవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఆయన పేర్కొన్నారు. బాధితులు తిరిగి సాధారణ జీవితం ప్రారంభించేలా సహకరించడం ముఖ్యమన్నారు.ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# వైభవంగా దుర్గాభవాని అమ్మవారి ఆగమన శోభాయాత్ర..

రేపు ఇందుర్తిలో కొలువుదీరనున్న అమ్మవారు..





**చిగురుమామిడి అక్టోబర్ 10 (మీ వార్త విలేకరి):** స్థానిక గ్రామ ప్రజల ఆరాధ్య దైవమైన శ్రీ దుర్గాభవాని అమ్మవారి శరన్నవరాత్రి ఉత్సవాలు అత్యంత వైభవంగా ప్రారంభం కానున్నాయి. ఇందులో భాగంగా శనివారం రోజున దుర్గామాత ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో గ్రామంలో అమ్మవారి ఆగమన శోభాయాత్ర నిర్వహించారు. హైస్కూల్ చౌరస్తా నుండి ప్రారంభమైన ఈ శోభాయాత్ర ప్రధాన వీధుల గుండా దుర్గామాత మండపం వరకు కోలాహలంగా సాగింది. భక్తుల భక్తిశ్రద్ధల మధ్య సాగిన ఈ యాత్ర గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణాన్ని నెలకొల్పింది. శోభాయాత్ర అనంతరం, రేపు ఆదివారం ఇందుర్తిలోని గడి దగ్గర,గ్రామ పంచాయతీ దగ్గర,చింతపల్లి దగ్గర ఏర్పాటు చేసిన దుర్గామాత మండపంలో దుర్గాభవాని అమ్మవారు సర్వాంగ సుందరంగా కొలువుదీరనున్నారు. ఈ సందర్భంగా మండపంలో ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించనున్నారు. భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి అమ్మవారిని దర్శించుకుని, తీర్థప్రసాదాలు స్వీకరించి, అమ్మవారి కృపకు పాత్రులు కావాలని దుర్గామాత ఉత్సవ కమిటీ సభ్యులు కోరారు. ఈ శోభాయాత్ర కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, యువకులు మరియు పెద్ద సంఖ్యలో గ్రామ ప్రజలు ఉత్సాహంగా పాల్గొన్నారు.

# మాజీ ఎస్టీ జడ్పీటీసీ , ఎంపీటీసీ సభ్యులకు ఘన సన్మానం




**యర్రగొండపాలెం, అక్టోబర్ 10 (మీ వార్త ప్రతినిధి ):** యర్రగొండపాలెం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలోఇటీవల పదవీకాలం విజయవంతంగా పూర్తి చేసుకున్న మండల ఎస్టీ జెడ్పీటీసీ మరియు ఎస్టీ ఎంపీటీసీ  సభ్యుల సన్మాన కార్యక్రమం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల గిరిజన నాయకులు మరియు ప్రజాప్రతినిధులు సభను ఉద్దేశించి మాట్లాడుతూ... గత ఐదేళ్ల కాలంలో గిరిజన ప్రాంతాల అభివృద్ధికి, ఎస్టీ ప్రజల సంక్షేమానికి పాలకమండలి సభ్యులు అందించిన నిరంతర సేవలను కొనియాడారు. ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ, అభివృద్ధి కార్యక్రమాలను విజయవంతంగా ముందుకు తీసుకెళ్లడంలో వారు చూపిన శ్రద్ధ, చొరవ అభినందనీయమని కొనియాడారు. అనంతరం పదవీకాలం పూర్తి చేసుకున్న ప్రతినిధులను శాలువాలు, పూలమాలలతో ఘనంగా సత్కరించి, శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల గిరిజన ముఖ్య నాయకులు, వైఎస్సార్సీపీ నాయకులు, పాల్గొన్నారు.

# కేంద్ర ఎన్నికల ప్రధాన అధికారి రాజీనామా చేయాలి: సీపీఎం డిమాండ్

లక్ష్మీపురంలో సీపీఎం ఆధ్వర్యంలో నిరసన

జ్ఞానేశ్ కుమార్‌ను తక్షణమే అరెస్టు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని వినతి



**ఎటపాక, అక్టోబర్ 10, మీ వార్త ప్రతినిధి:** కేంద్ర ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ తన పదవికి తక్షణమే రాజీనామా చేయాలని సీపీఎం పార్టీ డిమాండ్ చేసింది. అంతేకాకుండా ఆయనను వెంటనే అరెస్టు చేసి చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని నాయకులు డిమాండ్ చేశారు. శనివారం మండల పరిధిలోని లక్ష్మీపురం గ్రామంలో భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) సిపిఎం ఎటపాక మండల కమిటీ ఆధ్వర్యంలో ఈ నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఐ.వి. మాట్లాడుతూ, కేంద్ర ఎన్నికల కమిషన్ స్వతంత్రతను కాపాడటంలో అధికారులు విఫలమవుతున్నారని విమర్శించారు. బాధ్యతాయుతమైన పదవిలో ఉండి ప్రజాస్వామ్య వ్యవస్థకు విఘాతం కలిగించేలా వ్యవహరిస్తున్న జ్ఞానేశ్ కుమార్‌పై ప్రభుత్వం తక్షణమే చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కమిటీ సభ్యులు సవలం రాము, పూనెం వెంకటరావు, స్థానిక నాయకులు ముత్తయ్య, ఇర్మయ్య, ఏలియా, రాము, కట్టం చిన్నక్క, కంగాల రావమ్మ, సవలం చిన్నక్కతో పాటు పలువురు పార్టీ కార్యకర్తలు, స్థానికులు పాల్గొన్నారు.

# రాబోవు స్థానిక ఎన్నికలలో 46 నియోజకవర్గాలకు పై గా రాధా రంగా మిత్రమండలి పోటీ కి సిద్ధం

కలియుగ దైవం పెద్ద తిరుపతి శ్రీ వెంకటేశ్వర స్వామి దర్శించుకున్న రెండు తెలుగు రాష్ట్రాల అధ్యక్షులు బుల్లెట్ ధర్మారావు



**తిరుపతి అక్టోబర్ 10(మీ వార్త ప్రతినిధి)** తిరుపతిలో శనివారం నాడు బుల్లెట్ ధర్మారావు(రాధా రంగా మిత్రమండలి ఆంధ్ర-తెలంగాణ రాష్ట్రాల అధ్యక్షులు మరియు జనసేన పార్టీ నాయకులు) కుటుంబ సభ్యుల తో శ్రీ వెంకటేశ్వర స్వామి వారి బ్రేక్ దర్శనం ద్వారా అతి దగ్గరలో స్వామి వారిని దర్శించుకుని అనంతరం కొండపైన ఉన్న.. శ్రీవారి పాదాలు, పాప వినాశనం, ఆకాశగంగా,శిలా తోరణం, చక్ర తీర్థం, జపాలీ ఆంజనేయ స్వామి గుడి, వేణుగోపాల స్వామి గుడి దర్శించుకోవడం జరిగినది.. తదుపరి శ్రీకాళహస్తి కి బయలుదేరుచున్నారు. రాబోవు స్థానిక ఎన్నికలలో 46 నియోజకవర్గాలకు పైగా రాధా రంగా మిత్రమండలి పోటీ కి సిద్ధం. అందుకే శ్రీ వెంకటేశ్వర స్వామి ఆశీస్సులు మెండుగా ఉండాలని ఆయన ఆశీర్వాదం కొరకు నేను తిరుపతి రావడం జరిగినది అలాగే ఇక్కడ రంగా గారి అభిమానులను తిరుపతిలో చుట్టుపక్కల అందరిని కూడా కలవడం జరుగుతుంది.. మాకు జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ గారి ఆశీస్సులు, కూటమి నాయకుల మద్దతు కూడా మాకు మెండుగా ఉన్నాయని తెలిపినారు.. గత ఎన్నికలలో కూటమి గెలుపు నాకు ఆధారంగా మిత్రమండలి ఎంతో కృషి చేసినదని ఈ సందర్భంగా బుల్లెట్ ధర్మారావు తెలిపినారు..

# నర్సాపురం 26వ వార్డులోఇంటింటికి మీ నాయకర్





**నరసాపురం అక్టోబర్ 10 మీ వార్త జిల్లా ప్రతినిధి.** నరసాపురం పట్టణంలోని 26వ వార్డులో 'ఇంటింటికి మీ నాయకర్' కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వ విప్, నరసాపురం ఎమ్మెల్యే శ్రీ బొమ్మిడి నాయకర్  పర్యటించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలతో ముచ్చటించి, వారి సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయా సమస్యలను సత్వరమే పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

# ప్రజల ఆరోగ్యాలకు కూటమి ప్రభుత్వం చేయూత

96 మంది లబ్ధిదారులకు రూ 91 లక్షల 90 వేల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందించిన ఎమ్మెల్యే అంజిబాబు



**భీమవరం ; అక్టోబర్ 10 మీ వార్త జిల్లా ప్రతినిధి.** భీమవరం నియోజకవర్గ ప్రజల ఆరోగ్యాలకు కూటమి ప్రభుత్వం చేయూతనందిస్తుందని రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) అన్నారు. ఎమ్మెల్యే కార్యాలయంలో శనివారం 96 మంది లబ్ధిదారులకు రూ 91,90,675 ల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఎమ్మెల్యే అంజిబాబు అందించారు. ఎమ్మెల్యే అంజిబాబు మాట్లాడుతూ వివిధ రకాల వ్యాధులకు వైద్యం చేయించుకుని ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ అండగా నిలుస్తుందని అన్నారు. కూటమి ప్రభుత్వంలో ఏ ఒక్కరూ కూడా ఇబ్బందులు పడకూడదనే ఉద్దేశంతోనే ప్రజా సంక్షేమ కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని అన్నారు. ఇప్పటి వరకు భీమవరం నియోజక వర్గంలో 1156 మంది లబ్ధిదారులకు రూ 9,36,06,081ల సీఎం రిలీఫ్ ఫండ్ ను అందించామని అన్నారు. కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు అభిమానులు వీర మహిళలు తెలుగు మహిళలు పాల్గొన్నారు.

# శ్రీ కొండలమ్మ అమ్మవారి దేవస్థానములోదేవి శరన్నవరాత్రి మహోత్సవములు



**గుడివాడ అక్టోబర్ 10(మీ వార్త ప్రతినిధి)** కృష్ణా జిల్లా, గుడ్లవల్లేరు మండలం, వేమవరం గ్రామములో వేంచేసియున్న శ్రీ కొండలమ్మ అమ్మవారి దేవస్థానములో ది.11.10.2026 నుండి ది.20.10.2026 వరకు శ్రీ దేవి శరన్నవరాత్ర మహోత్సవములు సందర్భంగా రేపు ది.11.10.2026 వ తేది ఆదివారం  ఉదయం 9.26 ని××లకు చిత్తా నక్షత్ర వృశ్చిక లగ్నమందు గుడివాడ శాసన సభ్యులు గౌ×× శ్రీ వెనిగండ్ల రాము గారిచే కలశ స్థాపన జరుగును మరియు వారిచే దసరా సందర్భంగా శ్రీ అమ్మవారికి నూతన పట్టు వస్తములు సమర్పణ ఉదయం 11.09 ని×× లకు శ్రీ కొండలమ్మ అమ్మవారి కాలక్షేప మండపము ప్రారంభోత్సవము జరుగును.

**భక్తులకు విజ్ఞప్తి**

శ్రీ కొండలమ్మ అమ్మవారి దేవస్థానములో ది.11.10.2026 నుండి ది.20.10.2026 వరకు శ్రీ దేవి శరన్నవరాత్ర మహోత్సవములు సందర్భంగా 10 రోజులు కోళ్ళు, గొర్రె పోతులు గుడి చుట్టూ త్రిప్పుట నిషేధించడమైననది.    అని  ఆలయ కార్యనిర్వహణాధికారి ఆకుల కొండలరావు, ఒక ప్రకటనలో  తెలియజేయడమైనది.

# జనసేన ఎన్నికల కో ఆర్డినేషన్ కమిటీలో చింతూరు నేతలకు చోటు

బేడే సతీష్,తీగల రవి, తీగల కవిత,పయ్యాల నాగేశ్వరరావుకు బాధ్యతలు



**చింతూరు,అక్టోబర్ 10 మీ వార్త ప్రతినిధి :** రంపచోడవరం అసెంబ్లీ నియోజకవర్గ స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ కోసం జనసేన పార్టీ ఏర్పాటు చేసిన ఎన్నికల కో ఆర్డినేషన్ కమిటీలో చింతూరు మండలానికి చెందిన నలుగురు నాయకులకు చోటు లభించింది. బేడే సతీష్,తీగల రవి,తీగల కవిత,పయ్యాల నాగేశ్వరరావులను కమిటీ సభ్యులుగా నియమించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ విజయానికి అవసరమైన కార్యాచరణ రూపొందించడం, నాయకులు,కార్యకర్తల మధ్య సమన్వయం సాధించడం,అభ్యర్థుల ఎంపికలో సహకరించడం, క్షేత్రస్థాయిలో పార్టీని బలోపేతం చేయడం వంటి అంశాల్లో ఈ కమిటీ కీలకంగా వ్యవహరించనుంది. చింతూరు మండలానికి చెందిన నలుగురు నాయకులకు ఎన్నికల కో ఆర్డినేషన్ కమిటీలో అవకాశం కల్పించడంపై మండలంలోని జనసైనికులు,పార్టీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. నలుగురు నాయకులకు అభినందనలు తెలియజేస్తూ,రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో సమష్టిగా కృషి చేసి జనసేన పార్టీ విజయానికి తోడ్పడాలని ఆకాంక్షించారు.

# పయ్యావుల జానకరామయ్య ని పరామర్శించిన గూడూరి ఎరిక్షన్ బాబు



**పుల్లలచెరువు, అక్టోబర్ 10( మీ వార్త)** పుల్లలచెరువు పట్టణంలో, పుల్లలచెరువు మాజీ మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు  పయ్యావుల ప్రసాద్ తండ్రి పయ్యావుల జానకరామయ్య కు ఇటీవల గుండెకు శస్త్రచికిత్స చేయించుకుని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న నేపథ్యంలో,యర్రగొండపాలెం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జి గూడూరి ఎరిక్షన్ బాబు పరామర్శించిన్నారు, జానకరామయ్య  ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, ఆయన త్వరగా కోలుకుని సంపూర్ణ ఆరోగ్యంతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం మండల పార్టీ అధ్యక్షుడు పొట్ల గోవిందు సీనియర్ నాయకులు కాకర్ల కోటయ్య శనగ నారాయణరెడ్డి సుబ్బారెడ్డి గజ్వల్లి భాస్కరరావు ఉప్పల హనుమంతు మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# సీఈసీ  రాజీనామా చేయాలి

మండల సిపిఐ కార్యదర్శి కారం దారయ్య..



**జీలుగుమిల్లి ;( మీ వార్త ప్రతినిధి)** దేశంలో 13 కోట్ల ఓట్లను తొలగించిన సీఈసీ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని మండల సిపిఐ కార్యదర్శి కారం ధారయ్య డిమాండ్ చేశారు. శనివారం జీలుగుమిల్లిలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద వామపక్షాల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇండియా కూటమి పిలుపుమేరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. 20 23 చట్టాన్ని రద్దుచేసి పౌర సమాజ భాగస్వామ్యంతో కొత్త చట్టాన్ని రూపొందించాలని అన్నారు .ఎన్నికల ప్రక్రియలో పారదర్శకత జవాబు భారీతనం పెంచి అర్హులైన ప్రతి ఒక్కరికి న్యాయం చేయాలని అన్నారు .సర్ ప్రక్రియను నిలిపివేసి వివాదాస్పద నిర్ణయాలపై సమీక్ష జరపాలని అన్నారు. ఓటర్ల పేర్లు తొలగింపునకు బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏలూరు జిల్లా సిపిఐ కమిటీ సభ్యులు కొప్పుల నాగరాజు, సిపిఎం నాయకులు తెల్లం దుర్గారావు, పోలవరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు టి రాణి, మండల కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు కె కుమారి, కె ఆనందరావు, కే వీరస్వామి, సవలం బాలరాజు, ఎం కామయ్య, లక్ష్మణరావు, పి వెంకటేశ్వరరావు, దాసరి రామారావు, సరిపల్లి అప్పారావు, తదితరులు పాల్గొన్నారు.

# ఇందుర్తి లో అట్టహాసంగా బతుకమ్మ సంబరాలు ప్రారంభం...

ఒకే రంగు చీరల్లో ఎంగిలిపూల బతుకమ్మ వేడుకలు...

బీసీ కాలనీలో మహిళల కోలాహలం.. సంప్రదాయ దుస్తుల్లో ప్రత్యేక ఆకర్షణ...





**చిగురుమామిడి అక్టోబర్ 10 (మీ వార్త విలేకరి):** మండలం లోని ఇందుర్తి గ్రామం బీసీ కాలనీలో ఎంగిలిపూల బతుకమ్మ సంబరాలు ఘనంగా జరిగాయి. ఒకే రంగు చీరలు ధరించిన మహిళలు రంగురంగుల పూలతో బతుకమ్మలను అందంగా పేర్చి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. బతుకమ్మల చుట్టూ చేరి సంప్రదాయ జానపద గీతాలను ఆలపిస్తూ, చప్పట్ల లయకు అనుగుణంగా అడుగులు వేస్తూ ఉత్సాహంగా ఆడిపాడారు. మహిళల,చిన్నారుల సందడి, పూల పరిమళాలు, బతుకమ్మ పాటలతో కాలనీలో పండుగ వాతావరణం నెలకొంది. సంప్రదాయ దుస్తుల్లో మహిళలంతా ఐకమత్యంగా వేడుకల్లో పాల్గొనడం విశేషంగా నిలిచింది. ఈ సంబరాలు తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాల వైభవాన్ని చాటిచెప్పాయి..

# వైద్య ?కాంట్రాక్టు ఉద్యోగుల నిరసనకు ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ మద్దతుగా.

**యూనియన్ తరుపున 23,000 ఆర్థికసాయం.**

**చింతూరు,అక్టోబర్ 10 మీ వార్త ప్రతినిధి :** కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులర్ చెయ్యాలి సమాన పనికి సమాన వేతనం,ఉద్యోగ భద్రత కల్పించాలనే న్యాయమైన డిమాండ్లతో కాంట్రాక్టు ఉద్యోగులు చేపట్టిన నిరసన దీక్షలు 5వ రోజుకు చేరుకున్నాయి.ఈ పోరాటానికి వివిధ ఉద్యోగ సంఘాల నుంచి విస్తృత మద్దతు లభిస్తోంది. ?శనివారం నిరసన శిబిరానికి ఏపీ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ చింతూరు డివిజన్ పీహెచ్సీ హెల్త్ రెగ్యులర్ ఎంప్లాయిస్ ప్రతినిధులు విచ్చేసి పూర్తి స్థాయి సంఘీభావం తెలిపారు.కాంట్రాక్టు ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని, వారి సేవలను గుర్తించి న్యాయం చేయాలని ఉపాధ్యాయ నాయకులు డిమాండ్ చేశారు. ?నైతిక,ఆర్థిక మద్దతుగా మరోవైపు,కాంట్రాక్టు ఉద్యోగుల ఆందోళనకు చింతూరు డివిజన్ పీహెచ్‌సీ రెగ్యులర్ హెల్త్ ఎంప్లాయిస్ తమ వంతు మద్దతుగా నిలిచారు.ఉద్యోగుల పోరాటానికి



నైతిక బలంతో పాటు ఆర్థిక ఊతమిచ్చేందుకు పీహెచ్‌సీరెగ్యులర్ సిబ్బంది రూ. 23,000 ఆర్థిక సహాయాన్ని సేకరించి, నిరసన తెల్పుతున్న కాంట్రాక్టు ఉద్యోగులకు నేరుగా అందజేశారు.
?ఈ సందర్భంగా కాంట్రాక్టు ఉద్యోగుల సంఘం



నాయకులు మాట్లాడుతూ.. తమ పోరాటానికి మద్దతుగా నిలిచి రూ 23 వేల ఆర్థిక సాయం అందించిన పీహెచ్‌సీ హెల్త్ ఎంప్లాయిస్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ప్రభుత్వం స్పందించి తమ డిమాండ్లను పరిష్కరించే వరకు ఉద్యమం ఆపేది లేదని తెలిపారు.

# సీఈసీ జ్ఞానేశ కుమార్ తక్షణం రాజీనామా చేయాలి

**చింతలపూడి, అక్టోబర్ 10 ( మీ వార్త ప్రతినిధి ):** ఎలక్షన్ కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చెయ్యాలని కోరుతూ సిపిఐ,సిపిఎం, కాంగ్రెస్ పార్టీల ఆధ్వర్యంలో శనివారం చింతలపూడి లో అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన తెలియజేశారు.ఈ సందర్భంగా సిపిఎం మండల నాయకులు ఆర్ వి సత్యనారాయణ, సిపిఐ మండల కార్యదర్శి తోర్లపాటి బాబు లు మాట్లాడుతూ ఎన్నికల ప్రధాన అధికారి జ్ఞానేశ్ కుమార్ ఏకపక్ష నిర్ణయాల వల్ల దేశవ్యాప్తంగా 13 కోట్ల ఓట్లను తొలగించడం సరికాదని జ్ఞానేశ్ కుమార్ చేసిన తప్పులను సరిపుచ్చుకోవడం కోసం సుప్రీంకోర్టుపై నెట్టడం ఎన్నికల కమిషన్ లో ముగ్గురు సభ్యులు ఉండగా జ్ఞానేశ్ కుమార్ ఏకపక్ష నిర్ణయాలు తీసుకోవడం వలనే అనేకమంది తమ ఓట్లను కోల్పోయారని జ్ఞానేశ్ కుమార్ పై చర్యలు తీసుకోకుండా ప్రధాని నరేంద్ర మోడీ అతన్ని కాపాడడం కోసం ప్రయత్నిస్తున్నారని గత కొన్ని రోజులుగా ఢిల్లీలో ఇండియా కూటమి విద్యార్థి యువజన సంఘాలు ఈరోజు సిజెపి ఆందోళనలు నిర్వహిస్తుంటే వారిపై లాఠీచార్జీలు నిర్బంధాలు కేసులు మోపడం సరైన విధానం కాదని దీనికి నైతిక బాధ్యత వహిస్తూ జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేయాలని వీరుడిమాండ్ చేశారు




సిపిఐ మండల సహాయ కార్యదర్శి దంతా కృష్ణ సిఐటియు ఏరియా కన్వీనర్ నత్త వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసే విధంగా వ్యవహరిస్తున్న జ్ఞానేశ్ కుమార్ తక్షణం రాజీనామా చేయాలని జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేసే అంతవరకు ఈ పోరాటం కొనసాగుతుందని తెలిపారు అనంతరం జ్ఞానేశ్ కుమార్ చిత్రపటాన్ని దగ్ధం చేశారు తరువాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందించడం జరిగింది సిపిఎం నాయకులు ధర్మారావు కాంగ్రెస్ నాయకులు రాజు సిపిఐ నాయకులు జంగా రామచంద్రారెడ్డి ఎస్ కే కాలేషా మం. లాజరు గట్టు వెంకటేశ్వరరావు తాడిగడప మాణిక్యాలరావు మోర్తా అమ్ములు రైతు సంఘం నాయకులు ప్రసాదరావు జిల్లా కో కన్వీనర్ తొర్లపాటి రాజు తదితరులు పాల్గొన్నారు.

# అధినేత పవన్ కు కృతజ్ఞతలు తెలిపిన ఎమ్మెల్యే బొలిశెట్టి

**తాడేపల్లిగూడెం, అక్టోబర్ 10 (మీ వార్త ప్రతినిధి)** కూటమి సమన్వయ త్రిసభ్య కమిటీలో స్థానం కల్పించి అత్యంత ప్రధాన బాధ్యతను అప్పగించిన జనసేన పార్టీ అధ్యక్షులు, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు రాష్ట్ర ప్రభుత్వ విప్, తాడేపల్లిగూడెం శాసనసభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. నాపై ఉంచిన నమ్మకాన్ని, విశ్వాసాన్ని కాపాడుకుంటూ అప్పగించిన బాధ్యతలను పూర్తి నిబద్ధతతో, చిత్తశుద్ధితో నిర్వర్తిస్తానని ఆయన అన్నారు. జనసేన పార్టీ ఆశయాల సాధనకు ప్రజాసేవే ఆశయంగా పార్టీ ప్రతిష్టతకు కృషిచేస్తానని ఆయన అన్నారు. కూటమి భాగస్వామ్య పక్షాలైన జనసేన పార్టీ, తెలుగుదేశం పార్టీ, భారతీయ జనతా పార్టీల మధ్య సమన్వయాన్ని మరింత బలోపేతం చేస్తూ కూటమి ఐక్యతకు, ప్రజల ఆకాంక్షల సాధనకు నిరంతరం కృషిచేస్తానని రాష్ట్ర ప్రభుత్వ విప్, తాడేపల్లిగూడెం శాసనసభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్ సంతోషం వ్యక్తం చేశారు. కూటమి పార్టీలను సమన్వయం చేసుకుంటూ అందరికీ సముచిత న్యాయం చేస్తామని అన్నారు. మిత్రపక్షాలకు బలం ఉన్నచోట వారికి జనసేన సహకరిస్తుందని, జనసేన బలంగా ఉన్నచోట తమ అభ్యర్థులు పోటీ చేస్తారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జనసేన యువనాయకులు బొలిశెట్టి రాజేష్,జనసేన నాయకులు వర్తనపల్లి కాశి,పుల్లా బాబి,అడపా ప్రసాద్, చాపల రమేష్, పాలూరి వెంకటేశ్వరరావు తదితరులు జై జనసేన పవన్ కళ్యాణ్ నాయకత్వం వర్ధిల్లాలి, బొలిశెట్టి నాయకత్వం వర్ధిల్లాలి అని నినాదాలు చేశారు.



# ఫోటోగ్రాఫర్స్ భవన నిర్మాణానికి 100 సిమెంట్ బస్తాలు సహకారం

**జనసేన పార్టీ సీనియర్ నాయకులు అడపా శ్రీనివాస్**

**కోరుకొండ అక్టోబర్ 10 (మీ వార్త ప్రతినిధి)** కోరుకొండ మండలం ఫోటోగ్రాఫర్స్ వీడియో గ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన భవన నిర్మాణానికి రాజానగరం నియోజకవర్గ శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణతో మాట్లాడి మధ్యంతరంగా నిలిచిపోయిన భవనాన్ని పూర్తిచేసే బాధ్యత తాను తీసుకుంటానని జనసేన పార్టీ సీనియర్ నాయకులు, ఎమ్మెల్యే ముఖ్య అనుచరుడు అడపా శ్రీనివాస్ ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ సభ్యులకు హామీ ఇచ్చారు. శనివారం హరేరామ నగర్ లో ఫోటోగ్రాఫర్స్ సమావేశానికి అడపా శ్రీనివాస్ పాల్గొన్నారు . ఫోటోగ్రాఫర్స్ యూనియన్ సభ్యులు తమ అసోసియేషన్ భవన నిర్మాణ పనులు మధ్యలో నిలిచిపోయాయని, శాసనసభ్యులు బలరామకృష్ణతో మాట్లాడి భవన నిర్మాణం పూర్తయ్యేటట్లు చూడాలని కోరారు. ఈ సందర్భంగా అడపా మాట్లాడుతూ శాసనసభ్యులు బత్తుల రాజానగరం నియోజకవర్గంలోని



అన్ని రంగాలలోనూ తనదైన శైలిలో అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారన్నారు. మండల ఫోటోగ్రాఫర్ల భవన నిర్మాణం విషయాన్ని బలరామకృష్ణ దృష్టికి తీసుకెళ్లి, యూనియన్ సభ్యులతో మాట్లాడించి త్వరితగతిన భవన పనులు పూర్తయ్యే విధంగా తాను బాధ్యత తీసుకుంటానన్నారు. యూనియన్ అధ్యక్షుడు సూరిబాబు తనకు మంచి మిత్రుడని, మండల ఫోటోగ్రాఫర్లందరూ సుపరిచితులే అన్నారు. అదేవిధంగా తాను స్వచ్ఛందంగా



ఫోటోగ్రాఫర్ల నూతన భవన నిర్మాణానికి 100 బస్తాలు సిమ్మెంటు సహాయం చేస్తానని తెలిపారు. అనంతరం ఫోటోగ్రాఫర్లు అడపాకు కృతజ్ఞతలు తెలిపారు. మండల ఫోటోగ్రాఫర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అడపాను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు కట్టా సూరిబాబు, ఉపాధ్యక్షులు కనకరాజు, సెక్రెటరీ స్వాతి, కోశాధికారి ధర్మాజీ, పలువురు సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## "రెండు స్వర్ణాలతో మెరిసిన చికిత"

**"యువ ఆర్చర్‌ను సన్మానించిన బండారు దత్తాత్రేయ"**

**ఆసియా క్రీడల్లో రెండు స్వర్ణ పతకాలు**

**2025 ప్రపంచ యూత్ ఛాంపియన్‌షిప్‌లోనూ ప్రతిభ**

**సుల్తానాపూర్ యువతికి అంతర్జాతీయ గుర్తింపు**

**రెండు స్వర్ణాలతో దేశానికి కీర్తి తెచ్చిన ఆర్చర్ చికిత**

**యువ క్రీడాకారిణి తనిపర్తి చికితకు బండారు దత్తాత్రేయ సన్మానం**

**హైదరాబాద్:** అంతర్జాతీయ స్థాయిలో ఆర్చరీ క్రీడలో అద్భుత ప్రతిభ కనబరిచి రెండు స్వర్ణ పతకాలు సాధించిన యువ క్రీడాకారిణి తనిపర్తి చికితను మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ శనివారం ఘనంగా సన్మానించారు. హైదరాబాద్ లోని రాంనగర్‌లో ఉన్న తన నివాసంలో ఈ కార్యక్రమం నిర్వహించారు.పెద్దపల్లి జిల్లా ఎలిగేడు మండలం సుల్తానాపూర్ గ్రామానికి చెందిన చికిత ఇటీవల జరిగిన 2026 ఆసియా క్రీడల్లో కాంపౌండ్ ఆర్చరీ మహిళల జట్టు, మిక్స్‌డ్ జట్టు విభాగాల్లో రెండు స్వర్ణ పతకాలు సాధించి ప్రత్యేక గుర్తింపు పొందారు. అంతేకాకుండా, 2028 లాస్ ఏంజెలెస్ ఒలింపిక్స్‌లో కాంపౌండ్ మిక్స్‌డ్ టీమ్ విభాగంలో భారత్‌కు తొలి ఒలింపిక్ కోటా సాధించడంలో కీలక పాత్ర పోషించారు.2025లో జరిగిన వరల్డ్ ఆర్చరీ యూత్ ఛాంపియన్‌షిప్‌లో అండర్-21 వ్యక్తిగత విభాగంలో ప్రపంచ టైటిల్ సాధించిన తొలి భారతీయ మహిళా కాంపౌండ్ ఆర్చర్‌గా చికిత రికార్డు సృష్టించారు. అంతర్జాతీయ వేదికలపై దేశ ప్రతిష్ఠను ఇనుమడింపజేస్తున్న యువ క్రీడాకారిణిని ఈ సందర్భంగా బండారు దత్తాత్రేయ అభినందించి, ఆమె భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

# ఖమ్మం జిల్లా బి ఆర్ ఎస్ తెలంగాణ భవన్ లో ఘనంగా బతుకమ్మ పర్వదిన వేడుకలు







**తల్లాడ మీ వార్త ప్రతినిధి.10.10.2026**
ప్రజలకి బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలియజేసిన ఎమ్మెల్సీ తాత మధుసూదన్, సత్తుపల్లి మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య
స్పెషల్ ఎట్రాక్షన్ గా ఐ లవ్ కేసీఆర్ సెల్ఫీ పాయింట్..
ఖమ్మం జిల్లా బి ఆర్ ఎస్ పార్టీ కార్యాలయం, తెలంగాణ భవన్ లో బతుకమ్మ పండుగ పర్వదిన సందర్భంగా మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ తాత మధుసూదన్ గారు, బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు, సత్తుపల్లి మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య గారు పాల్గొన్నారు.

# ఘనంగా మండల ప్రధాన కార్యదర్శి పుట్టిన రోజు వేడుకలు శుభాకాంక్షలు తెల్పిన --ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ



**పి గన్నవరం అక్టోబర్ 10** మామిడికుదురు మండల ప్రధాన కార్యదర్శి మద్యంశెట్టి బుజ్జి పుట్టినరోజు వేడుకలు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం నందు ఎమ్మెల్యే గారి ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి మామిడికుదురు మండల అధ్యక్షులు జాలెం శ్రీనివాసరాజా, యూత్ అధ్యక్షులు బల్ల సతీష్,మాజీ సర్పంచ్ అడబాల తాతకాపు, మాజీ ఎంపీటీసీ కొమ్ముల జంగమయ్య, మాజీ ఉపసర్పంచ్ తుండూరి బుజ్జి,సొసైటీ ఛైర్మన్ మంద గాంధీ, సీనియర్ నాయకులు కంకిపాటి నరసింహారావు, విల్ల సుబ్బారావు,గ్రామ శాఖ అధ్యక్షులు తెలగారెడ్డి బుల్లి నాగేశ్వరరావు,పినిశెట్టి చంద్రశేఖర్,వానరాశి ప్రసాద్, అడబాల చిన్ని, రంగా, దొడ్డవరం గ్రామ శాఖ,ఇంజే రవికుమార్, మేడిది రాజా మరియు కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

# ప్రజలకు నిరంతర విద్యుత్ సరఫరా అందించాలి--ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ




**పి. గన్నవరం అక్టోబర్ 10( మీ వార్త విలేఖరి రవి)** డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా, పి. గన్నవరం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద నిర్వహించిన 'సేవా సేతు అభియాన్' కార్యక్రమంలో ఎమ్మెల్యే శ్రీ గిడ్డి సత్యనారాయణ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ గారి జన్మదినం సందర్భంగా నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాల్లో భాగంగా పీఎం సూర్య ఘర్: ముఫ్త్ బిజిలీ యోజన పథకంపై ప్రజలకు అవగాహన కల్పించాలని, ప్రతి ఇంటిపై రూఫ్‌టాప్ సోలార్ విద్యుత్ వ్యవస్థ ఏర్పాటు చేసుకునేలా ప్రోత్సహించాలని సూచించారు.పి. గన్నవరం నియోజకవర్గంలో నిరంతర విద్యుత్ సరఫరా అందించాలని, ప్రజల అర్జీలపై తక్షణమే స్పందించి సమస్యలను పరిష్కరించాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు.
ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, విద్యుత్ శాఖ అధికారులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ యూనియన్ ఎన్నికల్లో అధికార పార్టీకి షాక్

**హైదరాబాద్ :** తెలంగాణ ఆర్టీసీ కార్మిక సంఘాల ఎన్నికల్లో అధికార పార్టీకి ఎదురు దెబ్బ తాకింది. స్వయానా రవాణా శాఖా మంత్రి పొన్నం ప్రభాకర్ హామీల వర్షం కురిపించినా, టీపీసీసీ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్, హైదరాబాద్ మాజీ మేయర్ బొంతు రామ్మోహన్ ప్రచారం చేసినా, ఆర్టీసీ కార్మికులు కాంగ్రెస్ పార్టీ మద్దతు ఇచ్చిన కూటమిని లైట్ తీసుకున్నారు. శుక్రవారం న్న జరిగిన తెలంగాణ ఆర్టీసీ ఎన్నికల్లో టీఎస్ఆర్టీసీ ఎంప్లాయీస్ యూనియన్ (ఈయూ), తెలంగాణ మజ్దూర్ యూనియన్ (టీఎంయూ), నేషనల్ మజ్దూర్ యూనియన్ (ఎన్ఎంయూ) కూటమి ఘన విజయం సాధించింది. కాంగ్రెస్ మద్దతిచ్చిన తెలంగాణ ఆర్టీసీ వర్కర్స్ యూనియన్ (టీడబ్ల్యూయూ), స్టాఫ్ వర్కర్స్ అండ్ ఫెడరేషన్ (ఎస్డబ్ల్యూయూ) కూటమికి గట్టి ఎదురుదెబ్బ తగిలింది. ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ కానీ, అనుబంధ కార్మిక సంఘం కానీ ఎవరికి మద్దతు ఇవ్వలేదు. బడా నేతలు ప్రచారం చేసినా కూడా గుర్తింపు సంఘం ఎన్నికల్లో కాంగ్రెస్ కూటమికి చుక్కెదురవ్వడం ఇప్పుడు చర్చనీయాంశం అయ్యింది.

## మన గ్రామానికి గర్వకారణం

**కోహెడ :** సిద్దిపేట జిల్లా కోహెడ మండలం చెంచర్ పల్లె గ్రామానికి చెందిన కంకనాల పర్శురామ్ రెడ్డి తన బృందంతో కలిసి జాతీయ స్థాయి ప్రాజెక్ట్ పోటీలలో పాల్గొని ప్రథమ బహుమతి సాధించడం ఎంతో గర్వకారణం.మహిళలు నెలసరి సమయంలో ఎదుర్కొనే కడుపునొప్పి, అసౌకర్యాన్ని తగ్గించడంలో సహాయపడేలా 'పీరియడ్' నొప్పి నివారణ పరికరం రూపొందించి,తన మొదటి పరికరంతోనే జాతీయ స్థాయిలో ప్రథమ బహుమతి సాధించడం విశేషం.మన చెంచర్ పల్లె గ్రామం నుంచి ఇలాంటి వినూత్న ఆలోచనలతో ముందుకు వచ్చి జాతీయ స్థాయిలో విజయం సాధించడం మన జిల్లాకు, మన మండలానికి, మన గ్రామానికి, మనందరికీ గర్వకారణం.కంకనాల పర్శురామ్ రెడ్డికి




## గ్యాంగ్‌స్టర్ మోడ్‌లోకి నాని.. సుజీత్ దర్శకత్వంలో 'బ్లడీ రోమియో' షూటింగ్ షురూ!

నేచురల్ స్టార్ నాని వరుస హిట్‌లతో దూసుకుపోతూనే మరోవైపు తన ప్రయోగాత్మక చిత్రాలతో టాలీవుడ్‌లో కొత్త ట్రెండ్ సృష్టిస్తున్నారు. ఇటీవలే ఆయన నటించిన 'ది ప్యారడైజ్' సినిమా నాని కెరీర్‌లోనే అత్యధిక వసూళ్లు సాధించి సరికొత్త రికార్డులను సృష్టించింది. ఈ భారీ విజయం అందించిన జోరును ఏమాత్రం తగ్గించకుండా, నాని తన తదుపరి ప్రాజెక్ట్ కోసం వేగంగా అడుగులు వేస్తున్నారు. ఇప్పటికే టాలీవుడ్‌లో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న యువ దర్శకుడు సుజీత్ దర్శకత్వంలో నాని ఒక క్రేజీ యాక్షన్ ఎంటర్‌టైనర్‌కు సిద్ధమయ్యారు. "బ్లడీ రోమియో" అనే ఆసక్తికరమైన టైటిల్‌తో తెరకెక్కుతున్న ఈ చిత్రంపై ఇప్పటికే సినీ వర్గాల్లో మరియు ప్రేక్షకులలో భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ చిత్రంలో నాని ఇప్పటివరకు చూడని సరికొత్త మాస్ మరియు గ్యాంగ్‌స్టర్ లుక్‌లో కనిపించబోతున్నట్లు సమాచారం. కేవలం యాక్షన్ హీరోగానే కాకుండా, ఒక వైవిధ్యమైన చెఫ్ పాత్రలోనూ, అలాగే మరోవైపు పవర్‌ఫుల్ గ్యాంగ్‌స్టర్‌గానూ ఆయన ద్విపాత్రాభినయం లేదా విభిన్న షేడ్స్ ఉన్న క్యారెక్టర్‌లో అదరగొట్టనున్నారని ఫిల్మ్‌నగర్ వర్గాల టాక్. ఈ సినిమా కోసం మేకర్స్ ఇప్పటికే అన్ని ఏర్పాట్లు పూర్తి చేయగా, అక్టోబర్ 16 లేదా 17 నుంచి ఈ మూవీ రెగ్యులర్ షూటింగ్ సెట్స్‌లోకి అడుగుపెట్టనుంది. తొలి షెడ్యూల్‌లోనే కొన్ని కీలకమైన యాక్షన్ సన్నివేశాలను తెరకెక్కించేందుకు చిత్ర యూనిట్ సన్నాహాలు చేస్తోంది.

## ఒక్కో సినిమాకు రూ.8 కోట్లు తీసుకుంటున్నానా .. ప్రచారాలపై శ్రీనిధి శెట్టి క్లారిటీ..!



సినిమా ఇండస్ట్రీలో ఒక భారీ విజయం అందుకున్న తర్వాత హీరోలు, హీరోయిన్ల పారితోషికాలపై రకరకాల వార్తలు ప్రచారంలోకి రావడం సహజం. ముఖ్యంగా పాన్ ఇండియా స్థాయిలో గుర్తింపు తెచ్చుకున్న నటీనటుల రెమ్యునరేషన్లపై అభిమానుల్లో ఆసక్తి ఎక్కువగా ఉంటుంది. తాజాగా 'కేజీఎఫ్' సినిమాలతో దేశవ్యాప్తంగా గుర్తింపు సంపాదించుకున్న కన్నడ నటి శ్రీనిధి శెట్టి పారితోషికంపై ఇలాంటి ప్రచారమే తెరపైకి వచ్చింది. ఆమె ఒక్కో సినిమాకు రూ.7 కోట్ల నుంచి రూ.8 కోట్ల వరకు తీసుకుంటున్నారంటూ వార్తలు చక్కర్లు కొట్టాయి. తాజాగా ఈ ప్రచారంపై స్పందించిన శ్రీనిధి శెట్టి అసలు విషయాన్ని వెల్లడించారు. శ్రీనిధి శెట్టి ఒక్కో సినిమాకు భారీ మొత్తంలో పారితోషికం డిమాండ్ చేస్తున్నారంటూ వస్తున్న వార్తలను ఆమె ఖండించారు. ఇప్పటివరకు తాను చేసిన సినిమాల సంఖ్యను పరిశీలిస్తే ఇంత భారీ పారితోషికం గురించి జరుగుతున్న ప్రచారం ఆశ్చర్యంగా ఉందని ఆమె పేర్కొన్నారు. కేవలం పుకార్ల ఆధారంగా ఇలాంటి వార్తలను నమ్మవద్దని సూచించారు. సినిమాలను ఎంపిక చేసుకునేటప్పుడు పారితోషికానికే ప్రాధాన్యం ఇవ్వడం లేదని ఆమె స్పష్టం చేసినట్లు తెలుస్తోంది. తనకు నచ్చిన కథ, అందులో తన పాత్రకు ఉన్న ప్రాధాన్యం, సినిమా నాణ్యత వంటి అంశాలనే ప్రధానంగా పరిగణనలోకి తీసుకుంటానని వెల్లడించారు. 'కేజీఎఫ్' చిత్రాలతో భారీ విజయాన్ని అందుకున్న తర్వాత వరుసగా ఎక్కువ సినిమాలు చేసుకుంటూ వెళ్లే అవకాశం ఉన్నప్పటికీ, తాను అలా చేయలేదని శ్రీనిధి శెట్టి అభిప్రాయపడింది. డబ్బు సంపాదించడమే లక్ష్యమైతే ఆ సినిమా విజయాన్ని ఆసరాగా చేసుకుని అనేక ప్రాజెక్టులకు అంగీకరించి ఉండేదాన్నని పేర్కొంది.

## ఇతరుల జీవితాలపై కామెంట్స్ చేయడానికి మీరెవరు.. మృణాల్ ఠాకూర్ సీరియస్



సినీ తారల వ్యక్తిగత జీవితాలు, దుస్తులు, రూపురేఖలపై సామాజిక మాధ్యమాల్లో విమర్శలు చేయడం ఈ మధ్యకాలంలో ఎక్కువైంది. ముఖ్యంగా హీరోయిన్లు ఎదుర్కొంటున్న బాడీ షేమింగ్, ఆన్‌లైన్ ట్రోలింగ్‌పై పలువురు సినీ ప్రముఖులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తాజాగా బాలీవుడ్ నటి, 'సీతారామం' ఫేమ్ మృణాల్ ఠాకూర్ కూడా ఇదే అంశంపై ఘాటుగా స్పందించారు. కత్రినా కైఫ్, కృతి సనన్‌లను లక్ష్యంగా చేసుకుని జరుగుతున్న విమర్శలను తప్పుబడుతూ, ఇతరుల వ్యక్తిగత ఎంపికలను గౌరవించాలని హితవు పలికారు. తన తాజా చిత్రం 'పూజా మేరీ జాన్' ప్రచారంలో భాగంగా ఇచ్చిన ఇంటర్వ్యూలో మృణాల్ ఠాకూర్ ఆన్‌లైన్ ట్రోలింగ్ గురించి మాట్లాడారు. ప్రతి ఒక్కరికీ తమ జీవితాన్ని తమకు నచ్చిన విధంగా గడిపే హక్కు ఉంటుందని, ఇతరుల వ్యక్తిగత నిర్ణయాలను విమర్శించే అధికారం ఎవరికీ లేదని ఆమె అభిప్రాయపడ్డారు. కత్రినా కైఫ్, కృతి సనన్ వంటి నటీమణులు సినిమా రంగానికి ఎంతో సేవ చేశారని, అంతర్జాతీయ స్థాయిలోనూ గుర్తింపు తెచ్చుకున్నారని పేర్కొన్నారు. వారి విజయాలను, కష్టాన్ని మరిచిపోయి చిన్న చిన్న విషయాలపై విమర్శలు చేయడం సరికాదని అన్నారు. ప్రతి అంశంలోనూ ఇతరులను తప్పుపట్టడం మానుకోవాలని, సోషల్ మీడియాలో కొందరి ప్రవర్తన చూస్తుంటే జనాలకు పిచ్చి పట్టినట్టుగా అనిపిస్తోందని ఘాటుగా వ్యాఖ్యానించారు. ఇటీవల కత్రినా కైఫ్ ఓ వేడుకలో పాల్గొన్న ఫొటోలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అయ్యాయి. ఆ ఫొటోల్లో ఆమె శారీరక రూపురేఖలపై కొందరు నెటిజన్లు అనుచిత వ్యాఖ్యలు చేశారు. ముఖ్యంగా తల్లి అయిన తర్వాత శరీరంలో సహజంగా వచ్చే మార్పులను కూడా కొందరు విమర్శించడంపై అభ్యంతరాలు వ్యక్తమయ్యాయి. ఒక మహిళ శరీరంలో వచ్చే మార్పుల ఆధారంగా ఆమెను అంచనా వేయడం, బహిరంగంగా అవమానించడం ఎంతవరకు సమంజసమనే ప్రశ్నలు ఈ ఘటనతో మరోసారి తెరపైకి వచ్చాయి. మరోవైపు, నటి కృతి సనన్ కూడా ఓ ప్రకటనలో ధరించిన దుస్తుల కారణంగా విమర్శలు ఎదుర్కొన్నారు. రక్షాబంధన్ సందర్భంగా విడుదలైన ఓ నగల ప్రకటనలో ఆమె ధరించిన దుస్తులపై కొందరు నెటిజన్లు అభ్యంతరాలు వ్యక్తం చేశారు. ఆ దుస్తులు పండుగ సందర్భానికి తగినవి కావంటూ విమర్శలు రావడంతో ఈ అంశం చర్చనీయాంశమైంది. ఈ వివాదం నేపథ్యంలో సదరు ప్రకటనను తొలగించారు.. తన ఉద్దేశం ఎవరి మనోభావాలను దెబ్బతీయడం కాదని కృతి సనన్ వివరణ ఇచ్చింది. కాగా, సామాజిక మాధ్యమాల్లో మహిళలతో పాటు పురుషులు కూడా ఇలాంటి విమర్శలను ఎదుర్కొంటున్నారని మృణాల్ ఠాకూర్ అభిప్రాయపడ్డారు. అయితే మహిళల దుస్తులు, శరీరాకృతి, వ్యక్తిగత నిర్ణయాలపై తరచూ అసభ్యకరమైన వ్యాఖ్యలు చేయడం ఆందోళన కలిగిస్తుంది.



## ఢిల్లీ హైకోర్టులో విజయ్ దేవరకొండకు ఊరట.. వ్యక్తిగత హక్కులకు రక్షణ కల్పిస్తూ కోర్టు తీర్పు

నటుడు విజయ్ దేవరకొండకు ఢిల్లీ హైకోర్టులో భారీ ఊరట లభించింది. ఆయన అనుమతి లేకుండా పేరు, ఫొటోలు, గొంతు మరియు ఇతర వ్యక్తిగత హక్కులను (ప్రవతీంశీఅఋశ్రీఉఎ =అస్త్రష్ట్రం) అనధికారికంగా ఇతరులు వాడకుండా ఢిల్లీ హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ూ×), డీప్‌ఫేక్స్ మరియు ఫేస్-మార్ఫింగ్ టెక్నాలజీలను ఉపయోగించి ఆయనను అశ్లీల లేదా అసభ్యకర రీతిలో చిత్రీకరిస్తున్న కంటెంట్‌పై కోర్టు తీవ్రంగా స్పందించింది. న్యాయమూర్తి జస్టిస్ వికాస్ మహాజన్ ఈ ఆదేశాలు జారీ చేస్తూ.. మెటా (వీమ్ఖ), గూగుల్ ఎక్స్ (శ) వంటి సోషల్ మీడియా సంస్థలు నటుడు గుర్తించిన అక్రమ కంటెంట్, వీడియోలు, రీల్స్, పోస్టులు మరియు అకౌంట్‌లను వెంటనే తొలగించాలని ఆదేశించారు. అలాగే, ఆన్‌లైన్ మార్కెట్‌ప్లేస్‌లు సంబంధిత లింక్‌లను 72 గంటల్లోగా టేకడౌన్ చేయాలని స్పష్టం చేశారు. విజయ్ దేవరకొండ తన పేరు (విజయ్ దేవరకొండ, విజయ్ సాయి దేవరకొండ), 'ఎణ' అనే ఇనిషియల్స్, సిగ్నేచర్లు, వాయిస్ రికార్డింగ్‌లు, ఫ్యాషన్ స్టైల్, సినిమా స్టిల్స్ వంటి వాటిని వాణిజ్యపరంగా ఎవరూ దుర్వినియోగం చేయకుండా రక్షణ కోరుతూ కోర్టును ఆశ్రయించారు. అయితే, ఆయనకు ఎంతో ఇష్టమైన "రౌడీ" (=శీఒఎ) అనే పేరును కేవలం ఒంటరిగా వాడడంపై మాత్రం కోర్టు ఎక్స్-పార్టీ ఇంజంక్షన్ ఇచ్చేందుకు నిరాకరించింది. ఆ పేరు ఆయనకు మాత్రమే ప్రత్యేకంగా చెందుతుందని నిరూపించే తగిన సాక్ష్యాధారాలు అవసరమని కోర్టు పేర్కొంది. అదే సమయంలో, "రౌడీ" అనే పదాన్ని విజయ్ ఏఐ లేదా మార్ఫ్డ్ ఇమేజ్‌లతో కలిపి వాడితే మాత్రం అది ఆయన వ్యక్తిగత హక్కుల ఉల్లంఘన కిందకే వస్తుందని స్పష్టం చేసింది. ఈ కేసు విచారణను డిసెంబర్ 3కి మరియు తదుపరి విచారణను ఫిబ్రవరికి వాయిదా వేస్తూ, ప్రతివాదులు నాలుగు వారాల్లోగా సమాధానం ఇవ్వాలని కోర్టు ఆదేశించింది.



## 'ప్రేమద ఊరాలి' సంచలనం

## రూ.2 కోట్ల బడ్జెట్‌తో సినిమా బాక్సాఫీస్ వద్ద రూ.50 కోట్ల వసూళ్లు..

సినిమా బాగుంటే ప్రేక్షకులు తప్పకుండా ఆదరిస్తారనే మాటను మరోసారి నిజం చేస్తోంది కన్నడ చిత్రం 'ప్రేమద ఊరాలి'. విడుదలకు ముందు పెద్దగా అంచనాలు లేకుండా థియేటర్లలోకి వచ్చిన ఈ సినిమా ఇప్పుడు బాక్సాఫీస్ వద్ద సంచలనం సృష్టిస్తోంది. భారీ ప్రచారం, స్టార్ హీరోలు, భారీ బడ్జెట్ లేకుండానే కేవలం కంటెంట్‌తో ప్రేక్షకులను ఆకట్టుకుంటూ వసూళ్లలో దూసుకుపోతోంది. కేవలం రూ.2 కోట్ల బడ్జెట్‌తో తెరకెక్కిన ఈ చిత్రం త్వరలోనే కర్ణాటకలో రూ.50 కోట్ల వసూళ్ల మార్కును అందుకోనుందని ట్రేడ్ వర్గాల అంచనా. 'ప్రేమద ఊరాలి' సినిమా విడుదలైన తొలిరోజుల్లో బాక్సాఫీస్ వద్ద పెద్దగా ప్రభావం చూపలేకపోయింది. ప్రేక్షకుల్లో ఈ సినిమాపై భారీ అంచనాలు లేకపోవడంతో మొదట్లో వసూళ్లు కూడా నెమ్మదిగానే సాగాయి. అయితే సినిమా చూసిన ప్రేక్షకుల నుంచి మంచి స్పందన రావడంతో పరిస్థితి పూర్తిగా మారిపోయింది. మౌత్ టాక్ బలపడటంతో రోజురోజుకూ థియేటర్లకు వచ్చే ప్రేక్షకుల సంఖ్య పెరిగింది. ముఖ్యంగా కుటుంబ ప్రేక్షకులు ఈ సినిమాకు అండగా నిలుస్తుండటం విశేషం. కథలోని భావోద్వేగాలు, కుటుంబ సంబంధాల చుట్టూ సాగే సన్నివేశాలు ప్రేక్షకులను ఆకట్టుకుంటున్నాయి. దీంతో తొలి రోజుల్లో నెమ్మదిగా సాగిన వసూళ్లు క్రమంగా పుంజుకుని ఇప్పుడు భారీ స్థాయికి చేరుకుంటున్నాయి. 'ప్రేమద ఊరాలి' ఒక సాధారణమైన కథను గ్రామీణ నేపథ్యంలో తెరకెక్కించిన చిత్రం. కుటుంబ సంబంధాలు, మనుషుల మధ్య అనుబంధాలు, భావోద్వేగాలకు ఇందులో ప్రాధాన్యం ఇచ్చారు. భారీ యాక్షన్ సన్నివేశాలు లేదా అద్భుతమైన విజువల్ హంగుల కంటే కథలోని సహజత్వం, పాత్రల మధ్య భావోద్వేగాలే సినిమాకు ప్రధాన బలంగా నిలిచినట్లు తెలుస్తోంది. ప్రేక్షకులను ఆకట్టుకోవడానికి భారీ బడ్జెట్ తప్పనిసరి కాదని, మంచి కథతోనూ విజయాన్ని అందుకోవచ్చని ఈ సినిమా నిరూపిస్తోందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ముఖ్యంగా కుటుంబమంతా కలిసి చూసే సినిమాలకు ప్రేక్షకుల ఆదరణ ఎలా ఉంటుందో 'ప్రేమద ఊరాలి' విజయ ప్రయాణం మరోసారి చాటిచెబుతోంది. ఈ సినిమా వసూళ్ల గురించి చర్చ జరుగుతున్న సమయంలో అందరినీ ఆశ్చర్యపరుస్తున్న విషయం దాని నిర్మాణ వ్యయం. 'ప్రేమద ఊరాలి' కేవలం రూ.2 కోట్ల బడ్జెట్‌తో రూపొందినట్లు సమాచారం. అలాంటి చిన్న బడ్జెట్ చిత్రానికి రూ.50 కోట్ల వసూళ్లు సాధించే స్థాయిలో ఆదరణ లభించడం విశేషంగా మారింది.